ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126
Regd. No. H/SD-6.
ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

సుగుణ మోటార్సు అండ్ పంపులు
ఒకసంవత్సరంగ్యారంటీ * ఫోన్ 74808
సకితీలనుచుసి మోసపోకండి
ది సన్ యింజినీరింగు కంపెనీ
138 రాష్ట్రపతిరోడ్డు సికిందరాబాద్-3

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

శ్రీ వెంకటేశ్వర జువెలర్సు
ప్రో: పిల్ల వెంకటేశ్వర్లు సన్సు
అద్భుత కాంతితో ప్రకాశించు
1. అమెరికన్ ఆర్టు డైమండ్సు
2. స్విస్ కట్టింగ్ వజ్రములు
ఇవరికి బజారు కలదు.
సుష్ట బర్మింగ్ హ్యాం అంగళ్లు సికింద్రాబాద్ బజార్ హైదరాబాద్

సంపుటి : 14 సంచిక 102 * సికిందరాబాద్ 17—1—1974 గురువారం * 4 పేజీలు : 14 పైసలు

భూమిశిస్తు, తక్కావీ రుణాల బకాయాలపై వడ్డీ మాఫీకి ప్రభుత్వ నిర్ణయం

మార్చిలోగా పూర్తి మొత్తం చెల్లించే రైతులకు మాత్రమే ఈ సౌకర్యం ఉంటుందని ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రభూమి పత్రినిధి)
హైదరాబాద్, జనవరి 16

వ్యవసాయదారులు ఈ సంవత్సరం మార్చి నెలాఖరులోగా బాకీ సొమ్ము మొత్తం చెల్లించే సమయంలో భూమి శిస్తు బకాయాలపై వడ్డీని, తక్కావీ రుణాల బకాయాలపై అపరాధ వడ్డీని మాఫీ చేయాలని నేడిక్కడ సమావేశమైన రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించినది.

ప్రభుత్వానికి వసూలు కింద అనుమతి లేకుండా సొంతులేసినవారిపైన, అక్రమంగా సాగుచేసిన వారిపైన విధించిన పెనాల్టీల విషయంలోకూడా ఈ సౌకర్యాలు వర్తింపచేయాలని, ఇతర సందర్భాలలో పెనాల్టీలు తగ్గించాలనికూడా మంత్రివర్గం నిర్ణయించినది.

మంత్రివర్గం నిర్ణయాలను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పత్రికా ప్రతినిధులకు [illegible] వివరించారు. [illegible] పథకాలు [illegible] ప్రకటించారు.

గత పదిహేను రోజులుగా మూత పడి ఉన్న కాలనీలు ఇవాళ తెరిచి తిరిగి ఇవాళటి నుంచి అనంతరం మళ్ళీ మూత పడ్తాయి.

యలవారా ఉన్నాయి.

సిటీ వసూలుకు గంట్లు కొట్టకుండా, అనుమతులేని సాగు చేసినవారికి, ఆయకట్టు దారులకు నీటి సరఫరా తగ్గకుండా అక్రమ సాగు చేసినవారికి విధించిన పెనాల్టీలను మాఫీ చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

ఇతర సందర్భాలలో పెనాల్టీలను నీటి తీరువాపై మూడు రెట్లుకు తగ్గించాలని నిర్ణయించారు.

గత సంవత్సరం మార్చి నెలాఖరులోగా విధించిన పెనాల్టీల వసూలులోనే ఈరాయితీలు వర్తిస్తాయి. ఈ సంవత్సరం మార్చి నెలాఖరులోగా బాకీలు చెల్లించినవారికి మాత్రమే ఈ సౌకర్యాలు లభిస్తాయి.

సూరత్‌లో కర్ఫ్యూ

సూరత్, జనవరి 16 (పిటిఐ)

సూరత్ నగరంలోని కొన్ని ప్రాంతాలలో జరిగిన అల్లర్లను పురస్కరించుకొని ఇవాళ సాయంత్రం 4-30 నుంచి రేపు ఉదయం 8 గంటలవరకు కర్ఫ్యూ విధించారు.

దక్షిణ గుజరాత్ యూనివర్సిటీ అనుబంధంగాగల అన్ని కాలేజీలను తాలుగు రోజులపాటు మూసివేసారు.

ధరల పెరుగుదల వ్యతిరేకాందోళన సందర్భంగా హింసాకాండ చెలరేగడంతో అధికారులీ చర్య గైకొన్నారు.

జనసమూహం పిలుపుపై జరిగిన బంద్ సందర్భంగా జనసమూహం హింసాకాండకు దిగినట్లన్న కారణంగా పోలీసులు లాఠీచార్జీ చేసి ఆ తర్వాత కాల్పులకు ప్రయోగించారు.

బస్సులపై [illegible] పోలీసులు కాల్పులకు ప్రయోగించారు.

గత పదిహేను రోజులుగా మూత పడి ఉన్న కాలేజీలు ఇవాళ తెరిచి తిరిగి ఇవాళటి నుంచి అనంతరం మళ్ళీ మూత పడ్తాయి.

భారత-ఇరాన్ దేశాల మధ్య పరస్పర సహకార సూత్రాలపై అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 16 (పి.టి.ఐ)

భారత ఇరాన్ దేశాల పరస్పర సహకారం విషయంలో సూత్రప్రాయంగా ఒక అంగీకారానికి వచ్చినట్లయితే విశ్వసనీయ వర్గాలలో తెహరాన్‌లో జరిగే సంయుక్త సమావేశంలో స్థిరమైన ప్రాతిపదికపై ఒప్పందం కుదరవచ్చు.

భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్, ఇరాన్ అర్థిక మంత్రి హుషంగ్‌అన్సారీ జరుగుతున్న పరిశీలనలోనే మాట్లాడారుగాని ఏయే అంశాలపై స్థూలంగా అంగీకారం కుదిరిందో వివరించలేదు.

భారత-ఇరాన్ ఉమ్మడి కమిషన్ గత మూడు రోజులుగా జరిగిన చర్చల అనంతరం విడుదలచేసిన సంయుక్త ప్రకటనను బట్టి చమురు బదులు తదితర వస్తువుల గురించిన ప్రస్తావనవచ్చినట్లు అవగతమవుతున్నది. భారత దేశంలో లభించే ఖనిజాల అభివృద్ధి ఎగుమతి, భారతదేశ హెవీ కెమికల్ ఉత్పత్తుల దక్షతకు సంబంధించి ఇరాన్ సహకారమివ్వడం అంశాలుకూడా చర్చకు వచ్చాయి.

చమురు ధరలు హఠాత్తుగా పెంచడం వల్ల మనదేశంపై పడిన భారాన్ని తగ్గించేందుకు శ్రీస్వరణ్‌సింగ్ తన పర్యటన ప్రకటించారు.

వర్తమానపరిణామాలు, పంపన్న దేశాలకు వేర్వేరుగా చమురు ధరలు నిర్ణయించే ప్రతిపాదనలేవని స్పష్టపడుతూ సంయుక్త ప్రకటనలో పేర్కొన్న అంశాలపై చర్చలు ఒక కొలిక్కి వచ్చాయని ఇరాన్ మంత్రి శ్రీ అన్సారీ అన్నారు.

పారిశ్రామిక, సాంస్కృతిక, రంగాలలో ఉభయదేశాల మధ్య సహకారం పెంపొందేటట్లు చర్యలున్నాయని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

గవర్నర్ తెలుగులోనే ప్రసంగించాలని ఇద్దరు ఎం.ఎల్.సి.ల అభ్యర్థన

(ఆంధ్రభూమి పత్రినిధి)
హైదరాబాద్, జనవరి 16

రాష్ట్ర విధానసభ, విధాన పరిషత్ సంయుక్త సమావేశంలో తెలుగులోనే ప్రసంగించాలని ఇద్దరు విధాన పరిషత్ సభ్యులు శ్రీయుతులు వి. పి. రాజుశాస్త్రి, పి. రామచంద్రం నేడిక్కడ ప్రకటనలో రాష్ట్ర గవర్నర్ శ్రీ కుందూరు భాయిదేశాయిని అభ్యర్థించారు.

ఈ నెల 16న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి.

తెలుగు ప్రసంగాన్ని దేవనాగరిలిపిలో కాకుండా తెలుగు వర్ణమాలలోనే వారు గవర్నరుకు సూచించారు. గవర్నర్ తెలుగులో ప్రసంగించడం వల్ల రాష్ట్రంలో నెలకొన్న నూతన ప్రభుత్వం పాలన, పరిపాలనా రంగాలలో తెలుగును అధికారభాషగా వాడుకోవడానికి మార్గం సుగమం కాగలదని వారు అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర విధానసభ, విధాన పరిషత్ సంయుక్త సమావేశంలో హిందీ, తెలుగు భాషలలో ప్రసంగించాలని కోరుతూ "ఆంధ్రప్రదేశ్ గోపరిరక్షణ ఆందోళన సమితి" కార్యదర్శి పండిత రాజారాంశాస్త్రి గవర్నర్ కుందూరు భాయిదేశాయికి ఒక లేఖ వ్రాసారు.

నిత్యావసర వస్తువుల కొరతను ధైర్యంతో ఎదుర్కోవాలని హితవు

ఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచార సభలలో ప్రధాని ఇందిర ఉద్బోధ

ఇటియా, జనవరి 16 (పిటిఐ)

దేశ ప్రజలందరికీ సమానావకాశాలు కల్పించడమే రాజ్యాంగం హామీనిస్తే అదేదో చేయడం దేశం ఆర్థికంగా సంపన్నమైనట్లు నప్పుడు సాధ్యమని ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు.

అభివృద్ధి సాధించని పక్షంలో దేశం మనుగడ కూడా ప్రమాదంలో పడగలదని ఆమె హెచ్చరించారు.

అలహాబాద్ సమీపంలోని పూర్వపూర్ లోనూ ఇటియా జిల్లా కేంద్రంలోనూ బహిరంగ సభలలో ప్రసంగిస్తూ ఆమె పై విధంగా అన్నారు.

నేడు ప్రభుత్వం ఆమె దగ్గరలో ఒక హైడ్రో ఎలక్ట్రిక్ నిర్మాణానికి శంకుస్థాపనచేసారు. ఔరైయా ధర్మల్ విద్యుత్కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపనచేసారు. ఔరైయా పట్టణంలో "ఆంధ్రప్రదేశ్ గోపరిరక్షణ సమితి" కార్యదర్శి పండిత రాజారాంశాస్త్రి గవర్నర్ కుందూరు భాయిదేశాయికి ఒక లేఖ వ్రాసారు.

పూర్వపూర్ సభలో ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణానికి రాష్ట్రంలో ఒక చక్కెర మిల్లు నిర్మాణానికి కూడా ఆమె శంకుస్థాపన చేసారు.

బారబాంకి సమీపంలో గంగానదిపై ఒక వంతెన నిర్మాణానికి కూడా ఆమె శంకుస్థాపన చేసారు.

విభిన్న ప్రాజెక్టులు హైడ్రోకరీ నిర్మాణానికి నేలకు సేకరించినందు నల్ల భూములు కోల్పోయినవారికి తగిన పరిహారాలు ఇవ్వడం కాని ఈ ప్రాజెక్టులలో ఉద్యోగాలలో నియామకంలో ప్రాధాన్యం ఇవ్వడం కాని జరుగుతుందని ప్రధాని ఇందిరాగాంధి పూర్ పూర్ సభలో రహస్యపరిచారు.

శ్రీమతి ఇందిరాగాంధి వారణాసిలో కాశీ విద్యాపీఠం ప్రాంగణంలో ఏర్పాటైన బహిరంగసభలో ప్రసంగిస్తూ నిత్యావసర వస్తువులకొరత, ధరల పెరుగుదల మొదలగు సమస్యలను పట్టుదలతో ధైర్యంతో ఐక్యతతో ఎదుర్కోవాలని ప్రజలనుద్బోధించారు.

లక్నో: రాష్ట్రంలో జరగబోయే ఎన్నికలు జరుగుతున్న ప్రదేశ సందర్భంలో కొత్త స్థాపనలు ప్రారంభోత్సవాలు జరపడానికి ఈ ప్రాంతంలో పర్యటించనున్నదని ప్రధాని ఇందిరాగాంధిని కోరాలని ఎన్. డి. ఎ. పి నాయకుడు శ్రీ రాజనారాయణ్ పత్రి ఎల్ ఎల్ ఎ కమిషనర్ శ్రీ స్వామినాథన్ అభ్యర్థించారు.

అలహాబాద్: ప్రధాని ఇందిరాగాంధీ తాను ఇప్పుడు చేస్తున్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలన్నీ ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రాబల్యం పెంచడానికి కాదని ఆమెకు చేతనయితే రుజువు చేయాలని జనసంఘ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయ్ నేడు సవాల్ చేసారు.

నగరాభివృద్ధి సలహా సంఘ తొలి సమావేశం

(ఆంధ్రభూమి పత్రినిధి)
హైదరాబాద్, జనవరి 16

ఔటర్ నగరాలలోపలినల్లాలు పెద్దవిగా పర్చాలు చేయాలని, ప్రజా సంబంధాలసంఖ్య పెంచాలని, లోతు బావులలోని జలాశయాలను నిర్మించాలని, పారుదలకు నీళ్ళలో నిర్వర్తించిన సలహాసంఘం సూచించింది.

నగర పాలకుల్ని పర్యవేక్షణలోని మూడు రాష్ట్రాలకూ సూచించారు.

త్వరలో హార్వర్డ్ టెట్రో భారత సందర్శన

న్యూఢిల్లీ, జనవరి 16

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆహ్వానాన్ని మన్నించి యుగోస్లావియా అధ్యక్షులు హార్వర్డ్ టెట్రో సకుటుంబసమేతంగా త్వరలోనే మన దేశం సందర్శిస్తారు.

ఫరీదుబ్బేరి, కోయంబత్తూరు ఎన్నికల్లో ఉభయ కాంగ్రెసుల సమ్మిళితం

మద్రాస్, జనవరి 16 (పిటిఐ)

ఫిబ్రవరి 24న జరుగనున్న ఫరీదుబ్బేరి కోయంబత్తూరు ఎన్నికలలో కాంగ్రెస్ పక్షపాత కాంగ్రెసులు పోటీచేయడంపై సీట్లను గురించి అంగీకారం కుదిరినది.

పక్షపాత కాంగ్రెస్ నాయకుడు కె. కామరాజ్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరకం దండశేఖర్ మధ్య జరిగిన తుది చర్చలలో ఒక అంగీకారానికి వచ్చారు. వీరు గంటసేపు చర్చలు జరిపారు. కామరాజ్ ఇటీవ జరిగిన ఈ చర్చలను ఫరీదుబ్బేరి కాంగ్రెస్ నాయకులు వి వెంకట సుబ్బరెడ్డియార్, పి. పళ్ళంపాళయంలు వివరించారు.

కామరాజ్‌తో సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో శ్రీమతి దండశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పోటీచేయనున్న అభ్యర్థులు ఖరారైన తర్వాత ఈ వారంలో పోటీ చేయనున్న కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు పరచడం దని ఆమె తెలిపారు. తాను లేదా కామరాజ్ లేని చర్చల వివరాలను వెల్లడించడానికి నిరాకరించారు.

పరిషత్తు ఉపసంఘం అంగీకారాన్ని అనుసరించి కోయంబత్తూరుండి లోకసభకు జరిగే ఉపన్నికకు పక్షపాత కాంగ్రెస్, ఫరీదుబ్బేరి నుండికల లోకసభ స్థానానికి కాంగ్రెస్ పోటీ చేయగలదు.

ఈ స్థానాలు బాలసుబ్రహ్మణ్యం (కోయంబత్తూరు) మరియు కుమారమంగళం (కాంగ్రెస్) మృతివల్ల ఖాళీ అయినవి.

22 నుండి మన దేశంలో సినిమాపో అధికార పర్యటన

న్యూఢిల్లీ, జనవరి 16

ఈ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం నాడు జరిగే సైనిక విన్యాసాలు తిలకించడానికి ఇతర దేశాల ఉపధినులతోపాటు శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే కూడా మన దేశానికి వస్తారు.

శ్రీమతి బండారునాయకే ఈనెల 22వ తేదీన న్యూఢిల్లీ వచ్చి వారంరోజులపాటు అధికారిక పర్యటన జరుపుతారు. ఆమె ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని చర్చలు జరుపుతారు.

విదేశ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, ప్రణాళిక శాఖామంత్రి శ్రీ డి. పి. ధార్, వాణిజ్య శాఖామంత్రి ప్రొఫెసర్ డి. పి. చట్టోపాధ్యాయ శ్రీమతి బండారునాయకేను కలుసుకొని సంభాషణలు జరుపుతారు. ఈనెల 24వ తేదీన ఎర్రకోటలో ఆమెకు పౌరసన్మానం జరుగుతుంది.

శ్రీమతి సిరిమావో బండారునాయకే లూథియానాలోని పంజాబ్ విశ్వవిద్యాలయం, అమృత్‌సర్‌లో సాంస్కృతిక సంబరాలు, ఆమె సొంతిలో వాస్తవ గ్రంథాలయానికి పౌరసత్కారం జరుపుతారు. ఆమె ఈనెల 28వ తేదీన ఢిల్లీనుండి లాంబాయి వెళ్ళి అక్కడనుంచి లండన్‌లో తిరిగి వెడతారు.

ఎన్. జి. వో. నాయకుల పునర్‌నియామకం అవకాశాల పరిశీలన

హైదరాబాద్, జనవరి 16 (ఎ.ఎన్.ఎన్)

రాష్ట్ర విభజనోద్యమాల సందర్భంలో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళన నడిపిన అరోపణపై ఉద్యోగంనుండి బర్తరఫ్ అయిన ఆంధ్ర ఎన్.జి.వో.ల నాయకుడు శ్రీ ఐ. వి. రామకృష్ణారావు, తెలంగాణ ఎన్.జి.వో.ల నాయకుడు శ్రీ కె.అర్ ఆమోస్ పునర్‌నియామకం విషయం పరిశీలించాలని న్యాయశాఖను రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది.

చలిగాడ్పులవల్ల బీహార్‌లో మరి 12 మంది మృతి

పాట్నా, జనవరి 16 (పి.టి.ఐ)

హజారీబాగ్ తదితర ప్రాంతాలలో మరి 12 మంది మృతి చెందినట్లు సమాచారం అందడంతో చలిగాడ్పులవల్ల బీహార్‌లో మృతి చెందిన వారి సంఖ్య 204కు పెరిగింది.

అక్రమ నిల్వల జప్తులో తోడ్పడే వారికి నగదు బహుమతి

(ఆంధ్రభూమి పత్రినిధి)
హైదరాబాద్, జనవరి 16

సివిల్ సప్లయిస్ శాఖ తరఫున దేశవ్యాప్తంగా అక్రమంగా నిల్వచేస్తున్న నిత్యావసర వస్తువులను జప్తు చేయడంలో తోడ్పడే రెవిన్యూ అధికారులు సివిల్ సప్లయిస్ అధికారులకు పట్టుకున్న ఈ వస్తువుల మూల్యంలో పదుశాతం చొప్పున నగదు రూపంలో బహుమతిగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

నిత్యావసర వస్తువుల అక్రమ నిల్వను అక్రమ రవాణాను పట్టకుండాగా సిరోధించడానికై ప్రభుత్వం ఈ చర్యకు గిలకొన్నది.

ఈ పథకం కింద వస్తువుల అమ్మకాలు తెలిపి దానిని అమ్ము చేయడంలో తోడ్పడిన వారికి రెండున్నర శాతం, ఈ వస్తువులను అమ్ము చేసిన సివిల్ సప్లయిస్ అధికారులు, రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు మిగతా రెండున్నర శాతం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వస్తువుల పూర్తిగా అమ్ము అయినతరువాతనే ఈ బహుమతి ఇస్తారు.

ప్రధాని ఢిల్లీచేరిక

న్యూఢిల్లీ, జనవరి 16 (పిటిఐ)

ప్రధాని ఇందిరాగాంధి ఉత్తర ప్రదేశ్‌లో రెండు రోజులు పర్యటించి నేటి రాత్రి ఇక్కడికి తిరిగి వచ్చారు.

ద్రవ్యోల్బణం తీవ్రమయ్యే ప్రమాదం

చమురుధరల హెచ్చింపుపై ద్రవ్యనిధి అధికారి ప్రకటన

లండన్, జనవరి 16 (రాయిటర్)

చమురుధరలు విపరీతంగా పెరిగిన దృష్ట్యా ద్రవ్యనిధికి సంబంధించి ప్రపంచ దేశాలు ఈ సంవత్సరం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటాయని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ మేనేజింగ్ డైరక్టర్ పిట్ పీన్ హెచ్చరించారు.

చమురు ధరలు పెరగడంవల్ల ద్రవ్యోల్బణం తీవ్రం కావడం, చమురు కొరత వల్ల ఉత్పత్తి తగ్గడంలో తీవ్రమైన సమస్యలు ఉత్పన్నం కాగలవని పసంబర్లాండు సమావేశంలో పిన్ అభిప్రాయపడుతూ అయన అన్నారు.

చమురుధర పెరుగుదల వల్ల విమాన సర్వీసులు తగ్గే సూచన

న్యూఢిల్లీ, జనవరి 16 (పిటిఐ)

ఇంధనం ధరలు పెరిగిన కారణంగా కొన్ని రూటులలో విమాన సర్వీసులను అపవలసివచ్చి లేదా తగ్గించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఇండియన్ ఎయిర్ లైన్స్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

క్రూడాయిల్ ధరలు పెంచుతూ విదేశీ కంపెనీల నిర్ణయం

అధిక వ్యయం రాబట్టడానికి అనుమతికై కేంద్ర ప్రభుత్వానికి అభ్యర్థన

న్యూఢిల్లీ, జనవరి 16 (పిటిఐ)

విదేశీ చమురు కంపెనీలు మార్చిలో కెనడా—అర్మాషెల్, ఎల్సా దారతదేశం లోని తమ చమురుశుద్ధి కర్మాగారాలకోసం కొనుగోలుచేస్తున్న "క్రూడ్" మీద టన్నుకు 2 డాలర్ల చొప్పున ధరలు పెంచుతూ కూడా నిర్ణయం తీసుకున్నట్లు అవగతమవుతున్నది. ధరలు అధికమవ్వడం వల్ల చమురు ఉత్పత్తుల ధరలలో హెచ్చుదల ఏర్పడకుండా ఈ ధరలు పెంచడానికి అనుమతులివ్వాలని ఈ కంపెనీలు ప్రభుత్వాన్ని కోరినాయి.

చమురు విదేశ చమురుకంపెనీ కాలక్రమం నిర్ణయాన్ని ప్రభుత్వానికి తెలియజేయలేదు.

మెడికల్ కాలేజీల వ్యవహారం పర్యవేక్షణకై ప్రత్యేకాధికారి

(ఆంధ్రభూమి పత్రినిధి)
హైదరాబాద్, జనవరి 16

ఆంధ్రప్రదేశ్ వైద్యకళాశాలలో జరిగిన సంఘటనలు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వైద్యకళాశాలలో పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని నిర్ణయించింది.

ఈ విషయమై ఆదివారం ఉదయం ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

వైద్యకళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రామచంద్రారెడ్డి కూడా సలహా ఇచ్చారు. ఈ సలహాను ప్రభుత్వం పరిశీలించనుంది.

వైద్యకళాశాలలో ఉన్న సమస్యలు ఇప్పుడు పరిస్థితులలో వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ పదవిలో ఉండడం సాధ్యపడేలా

(మిగతా 8 వ పేజీలో)

యు. పి. లో నాలుగు పథకాలకు ప్రధాని శంకుస్థాపన

(పి.టి.ఐ) జనవరి 16 (పి. టి. ఐ)

కాన్పూర్ ఉత్తర ప్రదేశ్‌లోని పరూపూర్ జిల్లాలో పి. టి. ఐ. వర్కర్ వి. విశ్వనాథ్ పేరు పెట్టబడిన సిమెంటు కాలనీ కర్మాగారానికి ఇందిరాగాంధి నేడు శంకుస్థాపన చేశారు.

అలహాబాద్ సమీపంలో కల పూర్ పూర్‌లో ఎరువుల కర్మాగారానికి కూడా ప్రధాని నేడు శంకుస్థాపన చేశారు.

[illegible] తర్వాత రిడ్జిర్ కావలసిన [illegible] ఇటీవల [illegible] ఇందిరాగాంధీ [illegible] ఉన్నారు. [illegible] ఇందిరాగాంధీ [illegible] ఇందిరాగాంధీ [illegible] ఇందిరాగాంధీ

పంచాంగం

గురువారం, జనవరి 17

స్వస్తిశ్రీ శోభకృత్సంవత్సర పుష్య కృష్ణ దశమి రాత్రి గం. 8-26 నిం॥ వరకు. తదుపరి ఏకాదశి విశాఖ రాత్రి గం. 2-24 నిం॥ వరకు తర్వాత అనురాధ వర్జ్యం సూర్యోదయాత్పూర్వం గం. 6-20 నిం॥ నుండి ఉదయం గం. 8.05 నిం॥ వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, క్రిదారంగ సంబంధ విషయములకూ శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ఐహిరంగ సభలకూ శుభము.

వ్యాపార రంగము:- వెండి బంగారములు, స్టాకులు, స్థిరధర పెచ్చును, నూనెలు, నూనెగింజలు. పత్తి అనవసర యుధాతరముగా నుండును.

ఆంధ్ర భూమి

గురువారం, 17 జనవరి, 1974

చలించని ప్రభువులు

మహారాష్ట్రలో రెండు లోక్‌సభ నియోజకవర్గాల ఉపఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థుల ఘోర పరాజయానికి కారణాలు కాంగ్రెస్ అగ్రనాయకులు బహువిధాలుగా సెలవిస్తున్నారు:- వారందరిలోనూ ప్రత్యేక ప్రతిభావంతులైన డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మగారు చెప్పిన కారణాలు సహజంగా విలక్షణంగా ఉంటాయి:- పార్టీలో కాస్తంత అశ్రద్ధ, బద్ధకం, ప్రవేశించినలుగురూ ధీమాగా కూర్చున్నారట:- గట్టిశ్రద్ధ వహించకపోవడం ఒకకారణంఅన్నారు:- కాంగ్రెస్ "కార్యకర్తలు" [కార్యకర్తలు] వోటింగు రోజున వోటర్లను పోలింగ్‌బూత్‌లకు తీసుకువెళ్లడంలో విఫలమవడం మరొక కారణమన్నారు:- ఏవిషయాన్ని తీసుకున్నా, అరిటిపండు వొలిచినట్లు సుబోధకంగా చెప్పడంలో డాక్టర్ శర్మగారికి శర్మగారే సాటి:- ఇలాంటి చిన్నపొరపాట్లవల్ల ఓటమి సంభవించిందిగాని లేకపోతే కాంగ్రెస్‌కు అపజయం ఎన్నడైనా ఉంటుందా? శర్మగారు చెప్పేకాక మరి తిరుగులేదు:- పార్టీలో అశ్రద్ధా, ధీమా మితిమీరడం విచారకరమేగాని, వోటర్లను పోలింగ్ బూత్‌ల దగ్గరకు తీసుకువెళ్లే ప్రసక్తి దేనికి డాక్టర్ శర్మగారూ:- బాహాటంగా అలా చెప్పవచ్చునా?- అందులోనూ తనలాంటి అగ్రనాయకులు పైకి అలా చెప్పవచ్చునా?- పోలింగ్ సమయంలో రాజకీయ పార్టీలన్నీ చేసేపని అదేఅనుకోండి:- వాహనాలలో కూర్చోబెట్టి వోటర్లను తీసుకువెళ్లి వోటువేయించుకుంటాయి:- ఐతే అలా చేసినట్లు చెప్పకూడదు:- చెపితే ఎన్నికల రూల్సు ప్రకారం "అవినీతిచర్య" క్రిందకువచ్చి, నేరం అవుతుంది:- శర్మగారు ఏదో ఉత్సాహంగా నోరుజారి అనేశారు:- ఐనా ఫరవాలేదు:- తాను అలా అనలేదనీ, పత్రికలు కల్పించి ప్రకటించాయనీ, మరో ప్రకటన విడుదలచేస్తే సరిపోతుంది.

ఇంతకూ, అంత స్వల్పకారణాలవల్ల కాంగ్రెస్ ఓడిపోయిందా:- వోటర్లందర్నీ జాగ్రత్తగా తోలుకువెళ్ళితే కాంగ్రెస్ గెలిచేది:- "అతి" ధీమావల్ల ఓటమి దాపురించింది:- శర్మగారొక్కరే కాదు, అగ్రనాయకులందరూ యించుమించు యీ ధోరణిలోనే ఆలోచిస్తున్నారు:- ఇప్పటికీ తమ ఊహాలోకంలోని గాలిమేడల్లోనే నివసిస్తున్నారుగాని, కాస్తంత కనువిప్పి యథార్థ పరిస్థితులను గమనించడానికి నిరాకరిస్తున్నారు:- జాతీయ రాజకీయరంగం మళ్ళీ అయోమయానికీ, సంక్షోభానికీ, గురిఅయే చిహ్నాలు కానవస్తున్నాయి:- 1967 నాటి పరిస్థితులు పునరావృతమవుతాయేమో ననిపిస్తున్నది:- మరీ వెనుకటి చరిత్ర అటుంచుదాము, 1971-1972 సార్వత్రిక ఎన్నికలలో దేశప్రజలు కాంగ్రెస్‌పార్టీకి మున్నెన్నడూ కనీ వినీ యెరగనంత మెజారిటీబలాన్ని చేకూర్చిపెట్టారు:- అంతటి బలాన్ని, తిరుగులేని అధికారాన్ని కాంగ్రెస్‌పార్టీ ఎంతవరకూసద్వినియోగం చేసింది? రాజకీయ సుస్థిరతమా, ఆర్థిక ప్రగతినీ, సాధించడంలో ఎంత వరకూ నెగ్గింది?- వెనక్కు తిరిగిచూస్తే అంతా శూన్యం:- ప్రచండాధికారాన్ని స్వార్థప్రయోజనాలకు వినియోగించుకుంది:- అభ్యుదయార్థిక విధానాల పేరిట ఆర్థిక, ద్రవ్యరంగాలను సంక్షోభంలో ముంచివేసింది:- ఎటుచూసినా మాంద్యం, కొరతలు, ఉత్పత్తి స్తంభన-అదీదృశ్యం:. జీవనావసర వస్తువుల ధరలు పాపం పెరిగినట్లు అలా అంతులేకుండా పెరిగిపోతున్నాయి:- నిరుద్యోగం విలయతాండవం చేస్తున్నది:- యువతరానికి భవితవ్యం అంధకార బంధురమై, వాస్తవ నిరాశతో క్రుంగిపోతున్నారు:- రూపాయి అసలు కానుగోలు విలువ సుమారు 30 పైసలకు పడిపోయింది-ద్రవ్యోల్బణాన్ని అరికట్టలేక, ఆర్థిక వ్యవస్థను దారికి తీసుకురాలేక, అకాశవిహారం చేస్తున్న పాలకులు తమ లోపాలనూ, అసమర్థతనూ కప్పిపెట్టుకోవడానికి ప్రతిపక్షాలను నిందిస్తున్నారు:- నేటి అనర్థాల కన్నింటికీ కారకులు ప్రతిపక్షాలవారేనని మోసప్రచారంచేసి, ప్రజల్ని మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు:-

పాలక వర్గాలలోనూ, ప్రభుత్వ యంత్రాంగంలోనూ, దట్టంగా అలముకున్న అవినీతినీ అక్రమ ధనార్జనాతృష్ణనూ, అరికట్టాలనే ఉద్దేశం కూడా ఏ కోశానాలేని పాలకులు, పార్టీలోని నీతి బాహ్యసంరంభాన్ని యథేచ్ఛగా అనుమతిస్తున్న పాలకులు, తమ కృషికి ప్రతిపక్షాలు అడ్డువస్తున్నాయని సాకు చెపుతున్నారు:- ఆపాటి సత్తా ఉన్న ప్రతిపక్షమనేది దేశంలో ఉంటేగదా? కాంగ్రెస్ పార్టీ అంతర్గత దౌర్బల్యాలే దాని ప్రత్యర్థులు:- వేరేఏపరూలేరు:- దాంభికనినాదాలు మినహాయించి కాంగ్రెస్‌పార్టీకి సిసలైన సిద్ధాంతాలూ, ఆదర్శాలూ, ఎక్కడున్నాయి? బొంబాయిలోక్‌సభ ఉపఎన్నికల వామపక్ష సిద్ధాంతాల విజయానికి తార్కాణమంటూ కాంగ్రెస్‌వారే సంతోషిస్తూంటే, వాళ్ల అయోమయ సిద్ధాంతాలనుఏమనాలి?-ప్రజలు అన్నీ గమనిస్తున్నారు:- వాళ్ల ప్రాణం విసుగెత్తిపోయింది:- ప్రజల అసంతృప్తి దారుణంగా పెరుగుతున్నదిగాని, సంఘటితమైన శక్తిగా రూపొందడానికి అవకాశం లేకండా పోయింది:- కలకాలం యిలాగే గడుస్తుందని కాంగ్రెస్ పెద్దలు ధీమాగా కూర్చోవచ్చునుగాని,అలా ఎన్నటికి జరగదు: ప్రజలఅసంతృప్తి బహువికృప రూపాలలో వ్యక్తమవుతున్నది:- ప్రభువులు చలించడం లేదుగాని, 1967 నాటి పరిస్థితులు పునరావృతమయే ప్రమాదం పొంచిచూస్తున్నది:- ఉపఎన్నికల ఫలితాలు యిస్తున్న సందేశం అదే.

మహబూబ్ నగర్ లో పౌరిశ్రామిక వసరులు

నిరుద్యోగ నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలపై కె. కె. రెడ్డి వివరణ

[ఆంధ్రభూమి విలేకరి]

మహబూబ్‌నగర్, జనవరి 16

మహబూబ్‌నగర్ జిల్లాలో నిరుద్యోగ నిర్మూలనకు పరిశ్రమల స్థాపన అవసరమని జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి అన్నారు.

ఉద్యోగులకోసం మహబూబ్‌నగర్ ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో పేర్లు నమోదు చేసుకున్నవారి సంఖ్య 10 వేల వరకు ఉన్నది.

కొల్లాపూర్, అలంపూర్, గద్వాల్ తాలూకాల పొంత లో సిమెంటుపరిశ్రమకు అవసరమైన ముడిసరుకులు బాగా లభ్యమవుతాయని ఇక్కడి సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయవచ్చునని ఆయన అన్నారు.

దొంకులభ్యం కాగల అలంపూర్‌లో పత్తిఫ్యాక్టరీ నిర్మించాలని ఆయన అన్నారు.

అచ్చంపేటవద్ద న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ స్థాపించవచ్చునని ఇందుకు ముడిసరుకు ఇక్కడ బాగా లభ్యమవుతుందని ఆయన చెప్పారు.

జూరాల ప్రాజెక్టును నిర్మించే దానివల్ల నాలుగు తాలూకాలలో లక్షకుపైగా ఎకరాల భూమి సాగు అవుతుందని ఆయన పేర్కొన్నారు.

కొల్లాపూర్ తాలూకాలోని సోమశిలవద్ద అణుశక్తి కేంద్రం స్థాపనకు శాస్త్రవేత్తలు సర్వే పూర్తిచేసినట్లు ఆయన చెప్పారు.

విద్యావిధానంపై చర్చకు టీచరు, సంరక్షకులు, విద్యార్థుల సమావేశం

[విద్యామంత్రి కృష్ణారావు ప్రకటన]

మచిలీపట్టణం, జనవరి 16 (పి.టి.ఐ)

ప్రస్తుత విద్యావిధానాన్నిగూర్చి చర్చించి దానిని మరుగుపరచడానికి గాను వచ్చే నెలలో విద్యాశాఖలు అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని హైదరాబాదులో ఏర్పాటు చేయనున్నట్లు విద్యా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ మండలి బుద్ధప్రసాదరావు చెప్పారు.

గతరాత్రి ఇక్కడ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభలో పసుపుగూడు విధులను నిర్మూలించాలని చేదరకు విజ్ఞప్తి చేసారు. జీతభత్యాల పరిష్కారానికి ఆయన హామీనిచ్చారు.

పిట్టూత పథకం అమలులో ముఖ్యమంత్రితో సహకరించవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేసారు. మచిలీపట్టణం దేవుని అవిద్యుదీకరణ కృషి చేయగలనని మంత్రి హామీ ఇచ్చారు

అడ్‌హాక్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శాసన సభ్యుడు శ్రీ సోమశేఖర్ అధ్యక్షత వహించారు అవినీతిని నిర్మూలించి దరల పెరుగుదలను అదుపులో పెట్టడానికి గ్రామీణ పరిశ్రమలను అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు.

పార్లమెంట్ మాజీసభ్యుడు శ్రీ మల్లికార్జునుడు పట్టణకాంగ్రెస్‌కమిటీ అధ్యక్షులు శ్రీ జి నాగేశ్వరరావు కూడా పసంగించారు

విద్యుచ్ఛక్తి మీటర్ల సీళ్ల తనిఖీకై విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 16

విద్యుచ్ఛక్తి దొంగ తాడతాన్ని అడ్డగించేందుకు కఠినమైన చర్యలు ప్రారంభించే ముందు విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులు సీళ్లను ఒకసారి తనిఖీ చేయవలసిన రాష్ట్ర విద్యుచ్ఛక్తి వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షుల ఉన్నత సమావేశంలో కోరింది సమావేశానికి శ్రీ కాటూరి యాదయ్య గౌడ్ అధ్యక్షత వహించారు.

కొన్ని ఇళ్లలో మీటర్లకు కట్టెట్లకు సీసు సరిగా ఉండదనీ, ఇలాటి సందర్భాలలో అమాయకులైనవారు దండనకు గురికావచ్చునని అందువల్ల ముందు సీళ్ళ సక్రమంగా ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయించాలని సమావేశంలో అభ్యర్థించారు.

బి. ఇడి శిక్షణకు పంపే టీచర్లకు పూర్తిజీతం ఇవ్వాలని అభ్యర్థన

ఆదిలాబాద్, జనవరి 16

ఆదిలాబాద్‌జిల్లా పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నారాయణ ఒక పత్రికా ప్రకటనలో ఈ క్రిందివిధంగా అన్నారు.

హైదరాబాదులో ఉపాధ్యాయులను బి. ఇడి శిక్షణకు పంపడాన్ని నిలుపుదలచేసారు రాష్ట్ర ప్రభుత్వం గత అక్టోబర్‌లో ఉత్తర్వు చేసినందుకు విచారిస్తున్నాం.

ఆదిలాబాద్‌జిల్లాలో మట్టుకు మొదటి నుండి శిక్షణ పొందిన పదుగురులు దొరుకనందున 1973 వరకుకూడ పట్టభద్రులను ఉద్యోగములోనికి తీసుకున్నారు పైతత్త్వ అట్టివారికి గొడలిపెట్టు లాంటిది. తరాలు వదలిపోవాలన్నవారికి 30 సంవత్సరములు దాటినవి. స్వంతఖర్చులతో శిక్షణ పొందుట నేటి కాలములో దుర్లభం.

ఈ పరిస్థితులదృష్ట్యా పూర్వ జీతంమీద బి. ఇడి. శిక్షణకు పంపడాన్ని తిరిగి పవేశ పెట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

6-9-1973 రోజున రాష్ట్రంలో చాలామంది ఉపాధ్యాయులు "నిరసన దినం" పాటిస్తూ మూకుమ్మడిగా పెట్టిన సెలవును మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

ఏజన్సీ అలవెన్సును పరిషతు జనరల్ పండ్రువుందిగాకుండా, పరిషతు విద్యావ్యవహారాలనిదిసుండి ఇచ్చునట్లుగా ఉత్తర్వు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

గ్రామాలలో పనిచేసున్న ఉపాధ్యాయులకుకూడ ఇంటి అద్దె అలవెన్సు ఇవ్వాలని, జూనియర్ తెలుగుపండితులకు డిప్. ఓ. యల్. ను తగిన విద్యార్హతగా నిర్ణయించి వారికి 130-240 రూపాయల స్కేలును ఇవ్వాలని, భాషా పండితులకు, ఎలిమెంటరీ గ్రేడు ఉపాధ్యాయులకు, కాప్షన్ డాయింగ్ డిల్ ఉపాధ్యాయులందరికి సెలక్షన్ గ్రేడులు ఇస్తూ త్వరలో ఉత్తర్వులు జారీ చేయాలనిరాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను.

పెంబర్తిలో లోహ కళాఖండాల ప్రదర్శన

పెంబర్తి, జనవరి 16

కొత్త కొత్త నమూనాలలో రూపొందించిన లోహపు కళాఖండాల ప్రదర్శనలోనే దానిని ఇటీవల ఇక్కడి విశ్వకర్మ ఇత్తడ రాగి, వెండి పారిశ్రామిక సహకార సంఘ ఆవరణలో ఏర్పాటు చేసారు.

న్యూఢిల్లీ, కలకత్తా, బెంగుళూర్, బొంబాయిలలోని అఖిల భారత హస్తకళల అభివృద్ధి బోర్డు శాఖలు దక్షిణ కేంద్రాలు ఈ సమూనాలను రూపొందించాయి. అత్యంత కళాత్మకమైనవిగా 64 కళాఖండాలను దీనిలో ప్రదర్శించారు.

రెండు రోజులపాటు ఏర్పాటయిన ఈ ప్రదర్శనను దాదాపు 15 వేల మంది తిలకించారు.

హస్తకళల అభివృద్ధి బోర్డు క్రింద పనిచేస్తున్న ఇద్దరు అధికారులు శ్రీయుతులు కుమార్ దాస్, నంబూద్రి ఈ ప్రదర్శనను ఏర్పాటు చేసారు.

యు.పి.లో సర్దుబాట్లపై కాంగ్రెస్ సి.పి.ఐ మధ్య స్థూలంగా అంగీకారం

న్యూఢిల్లీ, జనవరి 16 (పి.టి.ఐ)

ఉత్తర ప్రదేశ్ విధాన సభ జరగనున్న ఎన్నికలలో సర్దుబాట్లకు సంబంధించి కాంగ్రెస్, మితవాద కమ్యూనిస్టుపార్టీలమధ్య చాలావరకూ అంగీకారం కుదిరిందనీ,ఇంకా మిగిలిఉన్న కొన్ని అంశాలపై తమ పార్టీ కార్యవర్గం ఈ నెల 17 వ తేదీన లక్నోలో సమావేశమై చర్చ జరపగలదని మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ఎస్. ఎ. అహ్మద్ చెప్పారు.

నిన్న జరిగిన చర్చలకు కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌దయాళ్‌శర్మ, ఉత్తర ప్రదేశ్ ముఖ్య మంత్రి బహుగుణ, కమ్యూనిస్ట్ నాయకులు శ్రీయుతులు భూపేష్‌గుప్తా, అహ్మద్ హాజరైనారు.

ధాన్యం దొంగ రవాణా నిరోధానికి బీహార్ సరిహద్దుల మూసివేత

పాట్నా, జనవరి 16 (పి.టి.ఐ)

అక్రమ ధాన్యం దొంగరవాణాను నిరోధించడానికి బీహార్ ప్రభుత్వం రాష్ట్ర సరిహద్దులను మూసివేయడానికి తన నిర్ణయాన్ని నిర్ణయించినట్లు నేడు అధికారికంగా తెలిసింది.

ఇప్పటివరకు బీహార్‌లో బియ్యం సేకరణ 8వేల7 టన్నులు మాత్రమే జరిగినది. బీహార్ కేంద్రం నిర్ణయించిన లక్ష టన్నుల బియ్యాన్ని సేకరించడానికి నిర్ణయించినది

విద్యుచ్ఛక్తి సిబ్బంది వేతనాల సవరణకు ద్విపక్ష వ్యవస్థ

బోర్డు యాజమాన్యానికి సిబ్బంది సంఘం అభ్యర్థన

విజయవాడ, జనవరి 16 (పి.టి.ఐ)

ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి అమలు పరచడానికై వేతనాలను సవరించే నిమిత్తం ద్విపక్ష వ్యవస్థను ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుఉద్యోగుల సంఘం బోర్డు యాజమాన్యాన్ని కోరినది.

విద్యుచ్ఛక్తి బోర్డు సిబ్బంది సంఘం ప్రతినిధుల సమావేశం నిన్న హైదరాబాద్‌లో జరిగినది.

సహకారేతర విభాగంలో మరమగ్గాల ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 16

సహకార విభాగంలోనేకాక ఇతరులు కూడా మరమగ్గాలను నెలకొల్పడానికి అనుమతి ఇవ్వడానికి రాష్ట్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది. ఇప్పటివరకు ప్రభుత్వ సహకార విభాగంలోనే మరమగ్గాల ఏర్పాటుకు అనుమతిస్తున్నది.

ఎరువుల సరఫరా బాధ్యతపూర్తిగా మార్కెటింగ్ ఫెడరేషనకే అప్పగించాలని సూచన

హైదరాబాద్, జనవరి 16 [పి.టి.ఐ]

సమర్థవంతంగానూ, సక్రమంగానూ సరఫరా జరిగేటట్లు చూసే నిమిత్తం ఎరువులప్రధాన బాధ్యత పూర్తిగా సహకార మార్కెటింగ్ ఫెడరేషనకే అప్పగించాలని ఫెడరేషన్ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ సూచించారు

దేశంలో ఉత్పత్తి విదేశాల నుండి దిగుమతులు తగ్గడం కూడా ఎరువుల కొరతకూ, ధరల పెరుగుదలకూ కొంతవరకు కారణమనీ, అయితే, వ్యవసాయశాఖ, ప్రయివేటు వ్యాపారులు, సహకారసంఘాలు మొదలైన పలుసంస్థలకు సరఫరా బాధ్యత అప్పగించడం కూడా మరోకారణమని ఆయన చెప్పారు.

రాష్ట్రానికి అవసరమైన ఎరువులలో సుమారు 40 శాతం మేర మాత్రమే సరఫరా అయినాయనీ, వాటిలో సహకారమార్కెటింగ్ ఫెడరేషన్‌ద్వారా జరిగింది ఎనిమిది శాతమేననీ ఆయన చెప్పారు.

ఆందోళన కాలానికి గెజిటెడ్ ఆఫీసర్లకు వేతనాలు

ముందు రాబోయే సెలవు క్రింద జమకట్టడానికి ప్రభుత్వ నిర్ణయం

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 16

ఆంధ్ర ప్రాంతం ఆందోళన సమయంలో గెజిటెడ్ ఆఫీసరు డ్యూటీలేనివారిలాన్ని ఇకముందువారికి లభించే సెలవు క్రింద జమకట్టుకొనడానికి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు

రాష్ట్ర మంత్రిమండలి క్రితం మారు సమావేశమైనప్పుడు నాన్ గజిటెడ్ ఉద్యోగుల సమ్మెకాలానికికూడా ఇదే విధానమే యింపునే ఇచ్చినది.

రాయికల్ క్లబ్

జగిత్యాల, జనవరి 16

జగిత్యాల తాలూకాలోని రాయికల్ గ్రామంలో డాక్టర్ శివగిరిరావు "హెంరు" క్లబ్‌ను ప్రారంభోత్సవం చేశారు.

డాక్టర్ బి. గణేశ్ అధ్యక్షులు.ఎ.సత్యనారాయణ ఉపాధ్యక్షులు. బి. గంగారావు కోశాధికారి. బి. రాములు కార్యదర్శి. బి. శంకరాజం సహాయకార్యదర్శి.

రాంగోపాల్, హన్మాండ్లు, నాగభూషణం సత్యనారాయణ, శంకరయ్య, గంగారెడ్డి, శివసన్, శివన్, ఆంజనేయులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

శ్రీ రఘునాథరావు రామకృష్ణారావు సలహాదార్లు.

బంగారం స్థానే 14 దేశాల కరెన్సీ ప్రాతిపదికగా అంతర్జాతీయ వాణిజ్యం

లోక్, జనవరి 13 (యుపిఐ)

అంతర్జాతీయ వాణిజ్యంలో బంగారం స్థానే 14 ప్రధానమైన కరెన్సీలను ప్రాతిపదికగా ఉపయోగించుకోవాలని పపంచంలోని ప్రధాన వాణిజ్య దేశాల ఆర్థిక నిపుణులు ప్రతిపాదించారని నేడక్కడ పకటించారు

అంతర్జాతీయ ద్రవ్యనిధి అధికారులతో గత మూడు రోజులుగా జరిగిన రహస్య సమావేశంలో నవ్య సంస్కరణలలో హైదరాబాద్ పథకంగా యీ పతిపాదన వచ్చినదని ద్రవ్యనిధి అధికారులుపకటించారు.

ఈ 14 కరెన్సీ నగదు విలువను ఇక ముందు అంతర్జాతీయ నవ్య వ్యవహారాలలో ప్రమాణంగా తీసుకుంటారు

అంతర్జాతీయ ద్రవ్యనిధి లెక్కలు ఇదివరకు మారిదిగానే ఉంటాయి కాని, దానిని బంగారం విలువకు ముడిపెట్టడానికి బదులు యీ 14 కరెన్సీల నగదు విలువ హామీపడికగా తీసుకుంటారు

పపంచ ఎగుమతులలో కనీసం ఒకటి శాతం తగ్గకుండాఉన్న యీ 14 దేశాలు అమెరికా, పశ్చిమ జర్మనీ, జపాన్, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, ఇటలీ, నెదర్లాండ్స్, బెల్జియం, స్వీడన్, ఆస్ట్రేలియా డెన్మార్క్, నార్వే అలేబియా ఆస్ట్రియా.

పపంచవాణిజ్యంలో సుమారు [illegible] నిర్వహిస్తున్న అమెరికాయే ఇంకా ఇతర దేశాలకుసాయకారులు నహిస్తున్నది.

విశాఖపట్నంలో కుక్కల బెడద

విశాఖపట్నం, జనవరి 16 (స్వ.వి)

విశాఖపట్నంలో వీధి కుక్కలసంఖ్య బాగా పెరిగిపోయినది. రింగ్‌బార్డ్ అస్పత్రిలో రోగులూ అస్పత్రిలో పురవీధులలో సురక్షితమైన ప్రదేశం అని పిల్లే పతి మూలలో కుక్కలు పిల్లలను పెడినవి. వారినిపోయేవారిని కరుచుస్తున్నవి ముఖ్యంగా బాలబాలికలకు కుక్కలపిల్లలే పత్యేక సమాదరణ ఏర్పడినది.

ఐ. బి. రామకృష్ణారావు పునర్నియామకానికై 19న ప్రదర్శనలు

మార్చిలో అసెంబ్లీకి నేలాదిమంది

ఎన్. జి. వోల యాత్ర

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాద్, జనవరి 16

ఎన్. జి వోల సంఘాధ్యక్షుడు ఐ. బి. రామకృష్ణారావును తిరిగి నియమించుకోవలసినదిగా కోరుతూ స్థానిక సమీపాలలో సమర్పించే నిమిత్త మార్చి నెల పండుగలోపలో విరామసమయ వర్షకు ఉద్యోగిపూగా వెళ్ళాలని ఆంధ్ర పాంత ఎన్. జి వోలు నిర్ణయించారు.

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమసందర్భంగా శ్రీరామకృష్ణారావును జరలపై చేసారు.

ఆ పిటిషన్లపై లక్షమందికి పైగా ఉద్యోగుల సంతకాలు చేయించాలనీ, ఆ సమస్యపై ఈ నెల 19వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు జరగాలనీ, అవసరమైతే మార్చినెలాఖరులోగా ప్రత్యక్ష కార్యక్రమాలు గత వారం దసరా శ్వరంవద్దే జరిగిన కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు.

ఆ నిర్ణయాలను నిన్న ఇక్కడ పత్రికలపు అందజేసారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం రద్దు

హైదరాబాద్, జనవరి 16

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా) ప్రాంతీయసంఘం జనవరి 18వ తేదీనుండి రద్దయినది. ప్రాంతీయసంఘం రద్దుకు సంబంధించి కేంద్ర హోం మంత్రి జారీచేసిన నోటిఫికేషన్ అనాటి అసాధారణ గెజిటులో అచ్చయింది.

మెడికల్ కాలేజీల వ్యవహారం దర్యాప్తు

(1 వ పేజీ తరువాయి)

మని ప్రభుత్వం భావిస్తున్నది.

అక్రమంగా వైద్య కళాశాలలో సీట్లు సంపాదించిన విద్యార్థులకు సంజాయిషీ నోటీసులు జారీ చేసినట్లు కూడా అధికారికంగా తెలిసింది.

మూలి నిరసన

ఆంధ్ర ప్రాంతంలోని మెడికల్ కాలేజీలలో జరిగిన అక్రమాలను పురస్కరించుకొని తెలంగాణా ప్రాంతానికి చెందిన ఇద్దరు సీనియర్ డిప్యూటీ డైరెక్టర్లను సస్పెండ్ చేయడం డైరెక్టర్ రమేశ్ పాడ్యను, అదనపు డైరెక్టర్ శ్రీ రాపేంద్రరావును బలవంతంగా సెలవుపై పంపడం పట్ల నిరసనగా సివిల్ సర్జన్ వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టరు పదవిని స్వీకరించడానికి నిరాకరించాలని తెలంగాణా ఉద్యోగుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ మూలి ఒక ప్రకటనలోకోరారు.

ఇద్దరు ఏయిర్‌లైన్స్ సిబ్బంది నాయకులు పనిలో చేరిక

న్యూఢిల్లీ, జనవరి 16 (పి.టి.ఐ.)

ఇండియన్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది సంఘాలలో పెద్దదయిన ఎయిర్ కార్మికుల ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఉత్తమసింగ్, ఢిల్లీ ప్రాంతీయ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. శర్మ నేడు పనిలోకి హాజరయ్యారు. యాజమాన్యంతో సహకరిస్తామని వ్యక్తిగతంగా హామీఇచ్చే పత్రాలపై సంతకాలు చేసిన తర్వాత వారు పనిలోకి వెళ్ళినట్టు తెలుస్తున్నది.

సిబ్బంది సంఘానికి చెందిన మరో నాయకుడు శ్రీఎస్.ఎం. శర్మకూడా పనిలో చేరినట్టు ఇండియన్ ఎయిర్‌లైన్స్ అధికారి ఒకరు ప్రకటించారు. అయితే ఇది నిజం కాదని సిబ్బంది సంఘం అతర్వాత ఖండించినది.

ఇంధన కొరత పరిష్కారానికి అణు, సౌరశక్తి వినియోగం

ప్రముఖ భూభౌతిక శాస్త్రవేత్త సుందరరామారావు సూచన

న్యూఢిల్లీ, జనవరి 16 (పి.టి.ఐ.)

అణుశక్తినీ, సౌరశక్తినీ ఉపయోగించుకోగలగడం పైనే నేడు మొత్తం పపంచం ఎదుర్కొంటున్న ఇంధన సమస్యకు పరిష్కారం ఆధారపడి ఉన్నదనీ మనకు అత్యవసరమైన అవసరములతో 'పస్తుత పారిశ్రామిక యుగనాగరకత'ను మరి వెయ్యి సంవత్సరాలపాటు నిలబెట్టుకోవడానికి ప్రముఖ భూభౌతిక శాస్త్రవేత్త, ఆంధ్ర యూనివర్సిటీలో భూభౌతిక శాస్త్ర విభాగ అధిపతి అయిన ప్రొఫెసర్ సుందరరామారావు నేడు ఇక్కడ చెప్పారు.

భారత భౌతిక సంఘ అధ్యర్యాన ఇక్కడ ఏర్పాటైన ముఖతంగా స్మారకోపన్యాసాల సందర్భంగా ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

పారిశ్రామికాభివృద్ధికి ఇక ఇంధన కొరత అడ్డంకులేదనీ, అసలు ఈ భూమిపై లభించే వనరులకు పరిమితి ఉండదనే అటంకమనీ ఆయన అన్నారు

"భూమిపై వనరుల క్షీణించడం- పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన సమాజ మనుగడ" అనే అంశంపై ఆయన ప్రసంగించారు.

సుదీర్ఘమైన మానవజాతి చరిత్రను దృష్టిలో పెట్టుకు చూస్తే ప్రపంచంలో లభించే దమరు మొదలైన ఇంధనాల పరిమాణం 200 సంవత్సరాలకే పరిమితమైనదనే విషయం లోపడుతుందని ఆయన చెప్పారు.

జనాభా, వ్యవసాయోత్పత్తి, సమాజ వనరులు, పారిశ్రామికోత్పత్తి, జాతీయవరుణ కాలువ్యవస్థనే బహుపరిశోధనాలపై మానవ జాతి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, మూడు సంవత్సరాల క్రితం ప్రపంచ విఖ్యాతిగాంచిన నిపుణుల బృందం నిర్ధారించిందని ఆయన చెప్పారు.

అన్ని పరిశీలనలలోనూ ఒకే విషయం వెల్లడైనదనీ, అభివృద్ధి వేగం ఆగనిపక్షంలో భూమిపై వనరులూ, జనాభాలూ నశించిపోతాయనేదే ఆ వెల్లడైన విషయమని ఆయన అన్నారు.

రోమన్ లేక మరో నాగరకత నశించినదనేది కాకుండా అసలు నాగరకతలన్నీ అంతరిస్తాయనీ, ఏ నాగరకత కాంపరితనా మహా అయితే 150 సంవత్సరాల లోపేనని అపరిశీలనలో వెల్లడైనట్టు ఆయన చెప్పారు.

జనవాక్యం

మూసీ ప్రాజెక్టు పరిస్థితి

అయ్యా,

హైదరాబాద్‌లో పిడబ్ల్యుడి ఇరిగేషన్ విభాగంలో మూసీ ప్రాజెక్టు పోలో బాలశోభాయమానంగా ఉన్నది. వాస్తవాన్ని గమనిస్తే ఈ ప్రాజెక్టు పస్తుతం అందుకు విరుద్ధంగా ఉన్నది. దీని కింద భూమి సాగు చేసున్న రైతులు అ దీ క ఉల్యాందులకు గురవుతున్నారు.

గత సంవత్సరం కరువు కాలంలో ఈ ప్రాజెక్టు నీటిని పేమా తం సరఫరా చేయలేక పోయింది. దాని చుట్టుపట్ల నివసిస్తున్న ప్రజలు నీటి కొరతతో విపరీతంగా బాధపడినారు.

పస్తుతం ఈ ప్రాజెక్టు తలుపులకు అనేక చుట్టులు పడిఉన్నాయి. బాటిగుండా ఎంతో నీరు వృథాగా పోతున్నది.

ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసినా ఈ ప్రాజెక్టు రంగవల్ల పంటకు నీరుసరఫరా జేయలేని స్థితిలో ఉన్నది.

పభుత్వంవారు ఈ ప్రాజెక్టుపై శ్రద్ధ చూపి దానిని బాగుచేయిస్తే అది అరికోత్పత్తికి ఎంతో దోహదం చేస్తుంది.

ఇందుకోసం తగ

గైకోడిన్ వలె దగ్గులను కొట్టివేయగల గృహవైద్యం మరొకటి లేదు. దగ్గులను 4 స్థాలలో—అనగా మెదడు, గొంతు, రొమ్ము, ఊపిరితిత్తులలో—ఎదుర్కొని సంపూర్ణ ఉపశమనాన్ని యిస్తుంది. 617/U

జెన్సన్ & నికల్సన్ వారి
బ్రోలాక్
భారత దేశపు ప్రప్రథమ
పాలీయూరెథేన్ ఎనామిల్

★ చాలా దృఢ మైనది
★ చాలా అందంగా అరెడిది
★ చాలా మన్ని కైనది.



రొబియలేక్ ఎమల్షన్ సృష్టికర్తలిచ్చెది
ఒక సువర్ణోత్సవ కానుక.

OBM 2927C/TEL

"ఉషా® డీసల్ పంపు సహాయంతో నా పంట దిగుబడిని 1½ రెట్లు అధికం చేసుకునేందుకు వీలుపడింది"

జాతీయం చేసిన బ్యాంకులు, ప్రభుత్వ గుర్తింపు ఉన్న బ్యాంకుల నుండి ఇన్‌స్టాల్‌మెంట్ల మీద లభ్యమవుతుంది.



ప్రత్యేకతలు:
- డీసెల్ తక్కువగా వస్తుంది.
- దరిలో కూడా సులభంగా స్టార్టవుతుంది.
- అమ్మకాల తర్వాత సర్వీసు అత్యుత్తమము.
- ఒక సంవత్సరం గ్యారంటీ.
- మూడు సమానాలు—5, 6.5 & 7.5 హార్స్‌పవర్.

డీసెల్ పంపు పెట్టండి మళ్లీలో బంగారం పండించండి.

ఉషా డీసెల్ పంప్ తయారీదార్లు ఉషా పేరిరకం ఎలెక్ట్రిక్ పంప్ సెట్లు కూడా తయారు చేస్తారు.

SHRIRAM

ఉషా డీసల్ పంపు పెట్టుకోండి-బంగారం పంటలు పండించుకోండి

UE-27/74

ఎలైడ్ సేల్స్ కార్పొరేషన్, 183/184, మోడిమాన్షన్ 2వ అంతస్తు రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-500003, ఫోన్: 77467

అశోక్‌నగర్‌లో బంగారు గొలుసును దొంగిలించిన వ్యక్తి అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16

అశోక్‌నగర్ కాలనీలో ఒక ముదుసలి స్త్రీని కుతుకను లిమిదంప ప్రయత్నించి బంగారు నగలను అపహరించి తప్పించుకు పోయిన ఇద్దరు వ్యక్తులలో ఒకరిని పోలీసులు మొన్న అరెస్టు చేశారు

ఒక డీలర్ కుమారుడు రమేశ్ ఆయన స్నేహితుడు అవిందర్‌సింగ్ సీతాబాయ్ అనే 60 సంవత్సరాల ముదుసలి ఇంట అమె ఒంటరిగా ఉన్నప్పుడు ప్రవేశించారు. అమె గొంతునులిమి 24 నవరసులుకల బంగారు గొలుసును లాగుకొని పారిపోయారు. పోలీసులు రమేశ్‌ను బాగజ్ నగర్‌లో ఆయన బంధువుల ఇంట పట్టుకొనగలిగారు. రెండవ వ్యక్తికోసం గాలిస్తున్నారు.

నగరంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు

హైదరాబాద్, జనవరి 16

రాష్ట్ర సంగీత, నాటక అకాడమీ రవీంద్రభారతి నిర్వహకుల సహకారంతో ఆధ్వర్యాన ఈ నెల 18న ఇక్కడ త్యాగరాజ ఆరాధనోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా జంట నగరాలకు చెందిన 89మంది సంగీత కళాకారులు 'పంచరత్న' కీర్తనలు పాడారు.

ఆ తర్వాత శ్రీమతి కోవెల శాంత, శ్రీ టి. లోకనాథశర్మ త్యాగరాజ కీర్తనలు ఆలపించారు. శ్రీ నేతి శ్రీరామశర్మ వయోలిన్, శ్రీ ఎల్లా వెంకటేశ్వరరావు మృదంగం తాయిలాలు.

దేశంలో ఏడు ట్రాక్టర్ల ఫ్యాక్టరీలు

న్యూఢిల్లీ, జనవరి 16

ప్రస్తుతం మన దేశంలో ఏడు పారిశ్రామికసంస్థలు ట్రాక్టర్లు తయారుచేస్తున్నాయి. వీటిలో ఒకటి పబ్లిక్‌రంగంలో ఉన్నది.

1972-73 లో 20,802 ట్రాక్టర్లు తయారయ్యాయి.

వచ్చే మూడేళ్ళలో మరో ఆరు సంస్థలు ట్రాక్టర్ల ఉత్పత్తిని ప్రారంభిస్తాయని అనుకొంటున్నారు. వీటిలో రెండు మహారాష్ట్రలోనూ, రెండు పంజాబ్‌లోనూ, ఒకటి ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఒకటి ఉత్తరప్రదేశ్‌లోనూ ఏర్పాటవుతాయి. ఈ సంస్థలన్నీ ఉత్పత్తి ప్రారంభించినప్పుడు సంవత్సరానికి 50 వేలకు పైగా ట్రాక్టర్లు తయారవుతాయని భావిస్తున్నారు.

ప్రభుత్వోద్యోగులుగా పబ్లిక్ లైబ్రరీ సిబ్బందికి త్వరలో పరిగణన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, జనవరి 16

గ్రంథాలయాలలోని అన్ని వర్గాల ఉద్యోగులను త్వరలోనే ప్రభుత్వోద్యోగులుగా పరిగణిస్తారని మంత్రి శ్రీ దేవానందరావు ఇటీవల ఇక్కడ చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్రంలోని 16వందలమంది లైబ్రరీ ఉద్యోగులకు పెన్షన్, ప్రావిడెంట్ ఫండ్ వంటి సౌకర్యాలు ఏవీ లేవని, లైబ్రరీ సెస్సు నుండి వస్తుతో వీరి వేతనాలు చెల్లిస్తున్నారని. అయితే కొన్ని పంచాయతీలు మునిసిపాలిటీలు యీ మధ్య యీ సెస్సు చెల్లించకపోవడంవల్ల పబ్లిక్ లైబ్రరీ ఉద్యోగులకు నాలుగు నెలలుగా జీతాలు లేవని శ్రీ దేవానందరావు చెప్పారు. నాలుగు నెలలుగా జీతాలు లేకపోయినప్పటికీ ఆందోళనకు తలపడనందుకు పబ్లిక్ లైబ్రరీల సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సిబ్బందిని ప్రభుత్వ సిబ్బందిగా పరిగణించడంతో వారికిజీతాలను ప్రభుత్వమే చెల్లిస్తుందని, లైబ్రరీ సెస్సు ద్వారా వసూలైన సొమ్మును ఎక్కువగా పుస్తకాలు కొనడానికి కొత్త లైబ్రరీలు తెరవడానికి వినియోగిస్తారని మంత్రి చెప్పారు.

ప్రస్తుతం హైదరాబాద్, ఏలూరు పట్టణాలలో మాదిరిగా ఇతర పట్టణాలలోకూడా సంచార, గంధాలయాల ఏర్పాటుకు యోచిస్తున్నట్టు మంత్రి చెప్పారు.

నినోదయా తలకు పోర్చుహిందడానికి పాల్పడిన పరకాలనుగూర్చి విచారిస్తూ అనంతగిరినుండి లొరాగుహలకు రోడ్డు నిర్మాణం త్వరలో పూర్తి కాగలదని మంత్రి చెప్పారు

ఆర్. టి. సి సిబ్బంది కోర్కెలపై ఈనెల 25వ తేదీన పరిశీలన

హైదరాబాద్, జనవరి 16

కార్మికులకు డి. ఎ. బోనస్ హెచ్చుగా చెల్లించాలని, ఇటీవల అప్‌గ్రేడ్ చేసిన పట్టణాలలో పి.సి. ఎ. చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ ఎంప్లాయీస్‌యూనియన్ పెట్టుకున్న డిమాండ్లపై కార్పొరేషన్ ఈనెల 25వ తేదీనాడు జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకొనగలదని జనరల్ మేనేజర్ శ్రీ అజిత్‌సింగ్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ హరిహరరావుకు హామీ ఇచ్చారు.

మెదక్ పతన్‌దార్లకు రావలసిన బాకీలు

సంగారెడ్డి, జనవరి 16

శ్రీ సింగితం నారాయణరావు అధ్యక్షతన మెదక్‌జిల్లా తెలంగాణా పతన్‌దార్ల కేతిరిండీల నీరడీల సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశం ఈనెల 8వ తేదీన జరిగినది జిల్లాకాల కోతాదికారిగా సంగారెడ్డి తాలూకా సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కృష్ణారెడ్డిని నియమించారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ హరికిషనరావు జిలాలో పబేలు పట్వారీ, కేతిరిండీలు నీరడీలకు దొరకవలసిన డి. ఎ. డి. ఎ.లు మంజూరీలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నందుకు విచారం వ్యక్తం చేసారు. సుమారు 5లక్షల రూపాయల రెలింపులు జరగవల్సి వున్నవని ప్రభుత్వము ఇందుగురించి తగు శ్రద్ధ వహించవలసిందిగా కోరనైనది.

మియాభాయ్ ట్రిబ్యునల్ సిఫార్సులు అమలుకై రైల్వే సూపర్‌వైజర్ల విజ్ఞప్తి

సికింద్రాబాద్, జనవరి 16

దక్షిణమధ్యరైల్వేలోని లా లా గూడా వర్క్‌షాప్ సబ్-యూనిట్‌కు చెందిన రిక్షిత సూపర్‌వైజర్లు తమ కోర్కెల పరిష్కారానికి ఇటీవల డిప్యూటీచీఫ్ మెకానికల్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట ప్రదర్శన జరిపారు. లా లా గూడా సబ్‌యూనిట్ సూపర్‌వైజర సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. నాగరాజరావు, కార్యదర్శి, శ్రీ పి.జి కె. మూర్తి ఆ తరువాత డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్‌కు ఒక మెమొరాండం సమర్పించారు. రైల్వే సిబ్బందికి బోనస్ చెల్లించాలని, మియాభాయ్ ట్రిబ్యునల్ సిఫార్సులను అమలు జరపాలని పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని అందులో కోరారు.

సూపర్‌వైజర్ల కోర్కెలను గురించి పరిశీలన జరపగలనని డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ ఎం.సి. దాస్ హామీ ఇచ్చారు.

సీనియర్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీ పి. సి. మాథ్యూతు కూడా వీరు కోర్కెల పత్రం సమర్పించారు. కోర్కెలను గురించి పరిశీలించగలనని శ్రీ మాథ్యూ కూడా సూపర్‌వైజర్లకు హామీ ఇచ్చారు.

న్యూస్‌ప్రింట్ సరఫరాపై సమగ్ర దర్యాప్తునకు విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 16 (పి.టి.ఐ)

న్యూస్‌ప్రింట్ సరఫరా పద్ధతిపై సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని ఈదర్యాప్తులో, వారాపత్రికల సిబ్బంది పతినిధులు పాల్గొనడానికి పూర్తిఅవకాశం కల్పించాలని భారత వర్కింగ్ జర్నలిస్టులసమాఖ్య, అఖిలభారత వారాపత్రికల సిబ్బంది సమాఖ్య నేడు పత్రికల్వాన్ని అభ్యర్థించాయి

ప్రస్తుత న్యూస్‌ప్రింట్ సంక్షోభానికి యజమానుల సంఘాలు, ప్రభుత్వ వాణిజ్య సంస్థ అధికారులు, ఈ సరఫరాకు సంబంధించిన అనేక మంత్రులు కారణమని జర్నలిస్టుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. కోల్హే, వారాపత్రికల సిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. కోల్హాట్కర్ ఆరోపించారు

అపారమైన వనరులున్నప్పటికీ న్యూస్‌ప్రింట్ ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందినదని అంతేకాక సరైన సమయంలో కావలసినంత న్యూస్‌ప్రింట్‌ను దిగుమతి చేసుకోకుండా పరిస్థితి మరింత దిగజార్చినదని వారు అన్నారు.

తనాకాకు వ్యతిరేకంగా జకార్తాలో ప్రదర్శనలు

జకార్తా, జనవరి 16 పి.టి.ఐ

ఇండోనేసియా సందర్శిస్తున్న జపాన్ ప్రధాని తనాకాకు వ్యతిరేకంగా పదర్శనలు జరిపిన సందర్భంలో విద్యార్థులకూ పోలీసులకూ మధ్య సంఘర్షణలు చెలరేగగా నిన్న ఒక విద్యార్థి మృతి చెందారు. మరి ఎనిమిది మంది గాయపడ్డారు

జపాన్‌లో తయారైన వస్తువులను అమ్మే దుకాణాలను, జపాన్ వారి కారులనూ ప్రదర్శకులు దగ్ధం చేసారు.

జకార్తాలో కర్ఫ్యూ విధించారు.

గుప్తరోగముల చికిత్సా కేంద్రము

శ్రీ పురుషులకు శుభసూచన. పెండికన్న ముందు లేక పెండ్లి తరువాత మీకు సంతరించిన సరముల బలహీనత లేక అంటువ్యాధులు గమనించి శ్రీ డా॥ దేశ్‌ముఖ్ ఎల్ ఎ ఎం ఎస్‌ను సంప్రదించండి. పూర్తి యౌవన సంపద పొందండి: సరముల బలహీనతకు ఎలక్ట్రిక్ మిషనుతో చికిత్స చేయబడును. సమయం: ఉదయం 9.00 నుండి 1.00 వరకు సాయంత్రం 4.00 నుండి 8.30 గంటలవరకు

రూప్ క్లినిక్

దిల్‌షాద్ టాకీస్ ప్రక్కన, మొదటిఅంతస్తు సుల్తాన్‌బజార్ రోడ్ హైదరాబాద్. ఆంధ్ర. గమనిక: ఆదివారంకూడా తెరచియుండును

సంప్రదించండి 150 సంవత్సరాలు
డాక్టర్ మాలిక్ ఆర్. ఎమ్. పి.
బలము, శక్తి, అన్నివిధములైన బలహీనతలకు నమ్మకంగాను ప్రత్యేకంగాను నయం చేయగల నిపుణులు వైద్య వృత్తి 150 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమని మరువకండి.
సంప్రదించు వేళలు ఉదయం 9.00 నుండి 1.00 గంటలు సాయంత్రం 5.00 నుండి 8.00 గంటలు
మోడరన్ డిస్పెన్సరీ ఫోన్ 61401
మొదటి అంతస్తు వెంకటేశ్ టాకీస్ ప్రక్కన, నారాయణగూడ హైదరాబాదు-29

ప్రపంచంతో పాటు నమ్మకంగా సరైన కాలాన్ని నడిపించండి
మీ వద్ద టైమ్ వుంచుకొనుటకు
మేము విడి కౌంటర్‌ను ప్రారంభించాము
గోడగడియారాలు, టైమ్ పీస్ లు. రిస్ట్ వాచీలు
1-5 వోల్ట్స్ ఒకే ఒక బ్యాటరీ సెల్తుతో 400 రోజులు నడుచునట్టి ట్రాన్సిస్టరైజ్డ్ ఆటోమాటిక్ గోడ గడియారాలు ప్రతి గంట, అర్ధ గంటకు గంట మోగును.
ప్రపంచ ఖ్యాతిగాంచిన "హెచ్ ఇ ఎస్" "ఫేరర్‌లూబా" "జెకో" అలారం టైమ్‌పీసులు స్త్రీలు, పురుషుల రిస్ట్ వాచీలు.
అత్యాధునికమైన నైలాన్, నైలెక్స్, స్టేన్ లెస్‌స్టీల్ స్ట్రాప్స్ లభిస్తాయి.
మీతో టైమ్ వుంచండి! నేడే విచ్చేయండి!
janata bazzar
-షాపింగ్ ప్యారడైజ్-
జనతా బజార్
వాంవల్లిస్టేషన్ రోడ్, హైదరాబాద్-1.
ఏ తయారీ అయినా, ఏ మోడల్ అయినా, అన్నిరకాల రిపేర్లు చేయగలము మీ పాత గడియారాలను కొత్తవిగాచేసి, రిపేరు తరువాత ఏ విధమైన యాంత్రిక, వస్తువుల లోపాలకయినా ఒక సంవత్సరం గ్యారంటీ.

శ్రీకాశీవాణి — శుక్రవారం 18-1-1974

హైదరాబాద్—ఎ

ప్రసారము 1

ఉ॥ 6.00 వందేమాతరం. 6.04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 6.55 పాడిపంట 7.04 కార్యక్రమ వివరణ 7—15 గాంధీమార్గము 7.25 చిత్రసీమ 7.40 ప్రాంతీయవార్తలు 7.45 సంగీత శిక్షణ [సీనియర్లకు] 8.20 ఎమ్. వెంకటరావు: వీణ 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 11.45 ఉత్తర ప్రౌఢపాఠశాలలకు 12.05 సంగీతసుధ 12.20 హిందీ పాఠం 12—40 కార్మికుల కార్యక్రమము 1.10 ఎమ్. వెంకటరావు: వీణ 1.30 తరుణీమందలి శ్రీలకార్యక్రమము 1.59 వాతావరణ సూచన 2.10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2—30 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5.30 మహమ్మద్‌ఖాలింసాహెబ్: వారినెట్ 5.55 సుఖసంసారం 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రాంతీయ వార్తలు [ఉర్దూ] 6.25 ప్రాంతీయ ప్రకటనలు 6.30 మందారిమాల 6.55 సేద్య సమాచారం 7.00 మాటామంతి 7.15 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7—40 పొలం కబుర్లు 7.45 చిత్రసీమ 8.00 నడుస్తున్నచరిత్ర 8.10 విరామసంగీతం 8—15 చిత్రగీతావళిలెను 8.30 లలిత సంగీతం 8.45 జాక్‌పాట్ జగన్నాథం నాటిక 9—15 సంగీతసాహిత్య సౌరభం 9—45 రాగం, తానం, పల్లవి: 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

ప్రసారము 1

ఉ॥ 6.30 వందేమాతరం. మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.40 ఈశ్వరి అలా తేరేనాం యువవాణి 7.02 కార్యక్రమావళి 7.05 లలిత సంగీతం 7.20 నవ్వులు పువ్వులు 7—30 పిల్లిగానే 7.50 రేడియో కళాశాల 8.10 కర్ణాటక సంగీతం 8.25 చిత్రసీమ 9.00 నియాజ్ అహమద్ ఖాన్ వయాజ్ అహమద్‌ఖాన్ 9.30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 1.45 వాద్యసంగీత 2.00 సుగంధసంగీత 2.20 పిల్లిగానే 2.02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ యువవాణి 6.30 సుగంధసంగీత 5—45 ఉర్దూకార్యక్రమం 6—10 పాశ్చాత్య సంగీతం 6.40 దైవత్వ సరంతి 7.02 కార్యక్రమావళి 7—05 కర్ణాటకసంగీతం 7.20 కల్పవల్లి 8—02 కార్యక్రమావళి 8—05 మరాఠీ కార్యక్రమము 8—25 సుగంధసంగీత 9.00 నియాజ్‌అహమద్ ఖాన్ వయాజ్ అహమద్ ఖాన్ 9.30 స్టైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10.30 ప్రసార సమాప్తి.

వ్యాపారదృష్టితో కంటె సేవా దృక్పథంతో యాత్రికులకు సౌకర్యాలు

హోటళ్ల యజమానులకు మంత్రి దేవానందరావు సలహా

విశాఖపట్టణం, జనవరి, 16 (పి.టి.ఐ.)

యాత్రాభివృద్ధికి అవశ్యకమైన వివరాలతో ఒకటైన హోటల్ పరిశ్రమ భారతీయ సంస్కృతిని ప్రతిబింబించాలని, దేశీయ యాత్రికుల అవసరాలతో పాటు విదేశీ యాత్రికుల అవసరాలను కూడా అది వ్యాపార దృక్పథంకంటే సేవా దృక్పథంతో తీర్చాలని రాష్ట్ర యాత్రాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ దేవానందరావు మొన్న ఇక్కడ అన్నారు. కొత్తగా నిర్మించిన అధునాతనమైన విక్రమ్ హోటల్‌ను ప్రారంభోత్సవంచేస్తూ ఆయన పై విధంగా అన్నారు. విశాఖపట్టణం ముఖ్యమైన యాత్రాభివృద్ధి కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నదని ఆయన అన్నారు.

భారతదేశాన్ని సందర్శించే విదేశీ యాత్రికులు, దేశవాళీ ఆహారం, వినోదం, ఆతిథ్యంకావాలనేకోరుకుంటారని మన హోటళ్ల వారికి ఈసౌకర్యాలు కలుగజేయాలని, పాశ్చాత్యతరహా కంటె ఇది ముఖ్యమని ఆయన అన్నారు.

బాలమందిర్ గ్రాంటు పెంచాలని ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు విజ్ఞప్తి

ఆదిలాబాద్, జనవరి 16

స్థానిక బాల మందిర్‌లోని బాలలకు ఒక్కొక్కరికి 25 రూపాయల వంతున ఇస్తున్న గ్రాంటును 40 రూపాయలకు పెంచాలని ఆదిలాబాద్ జిలా పరిషత్తు, మహిళా సంక్షేమశాఖ డైరెక్టర్‌ను అభ్యర్థించినది.

జిల్లా పరిషత్తు మహిళా శిశు సంక్షేమ వ్యవహారాల స్థాయి సంఘం ఇటీవల ఇక్కడ సమావేశమైనప్పుడు, గిరిజన, సాంఘిక సంక్షేమశాఖల ఆధ్వర్యంలోని బాలమందిరాలలోఉంటేవారికి ఇచ్చినట్లుగా వీరికి కూడా 40 రూపాయల వంతున గ్రాంటు ఇవ్వాలని కోరారు.

నూనెడబ్బాలలో పోసి బొంబాయికి బియ్యం ఎగుమతికి యత్నం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 16

నూనె అని చెప్పి బొంబాయికి రవాణా చేసే ఉద్దేశ్యంతో నూనె డబ్బాలలో నింపి ఉన్న బియ్యాన్ని హెచ్‌ఎమ్‌హెల్‌లోని ఒక ట్రాన్స్‌పోర్టు కంపెనీ నుండి నిషా విభాగం అధికారులు ఇటీవల స్వాధీనం చేసుకున్నారు.

90 నూనె డబ్బాలలో నింపిన సుమారు 16 క్వింటాళ్ళ బియ్యాన్ని ఈ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 3,135 రూపాయలు.

ఈ ట్రాన్స్‌పోర్టు కంపెనీ మేనేజర్ శ్రీ సిద్ధికిని పోలీసులు అరెస్టు చేసారు.

తాండూరు తాలుకాలో శ్రీ ఎస్. మానప్ప షాపు పై చేసిన దాడిలో నిషా విభాగం అధికారులు 1046 క్వింటాళ్ల బియ్యం, 148 క్వింటాళ్ల జొన్న, 91 క్వింటాళ్ల సజ్జ, 70 క్వింటాళ్ల నూకలు, స్వాధీనంచేసుకున్నారు. వీటి విలువ సుమారు లక్ష 87 వేలు ఉంటుంది. కర్ణాటక రాష్ట్రానికి ఎగుమతి చేసే నిమిత్తం వీటిని షాపు యజమాని దొంగ బిల్లుచేసినట్లు అధికారులు ఆరోపించారు. ఈ సందర్భంలో ఇద్దరిని అరెస్టు చేసారు.

ఆయుర్వేద ఆస్పత్రిలో ప్రసూతివార్డుకు నేడు ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 16

బర్కిసార్‌వద్దగల ప్రభుత్వఆయుర్వేద ఆస్పత్రిలో ప్రసూతివార్డుకు రాష్ట్ర వైద్యారోగ్య భారతీయ వైద్యవిధానశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ఈ నెల 17 న సాయంత్రం 4.45 గంటలకు ప్రారంభోత్సవం ఆయుపత్రారని ఈ ఆస్పత్రి ఆర్ ఎం. ఓ. శ్రీ ఎ అనంతరెడ్డితెలియజేసారు ఆర్థిక మంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారు భారతీయ వైద్యవిధానశాఖ డైరక్టర్ శ్రీ బి ఎస్. నరసింహులుకూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఆపాడు దోమలు పిచ్చెక్కించేశాయి
టార్టాయిస్ మస్కిటో కోయిల్
(TORTOISE MOSQUITO COIL)
మాకు లభించేవరకూ
సరిగ్గా వాడితే
ఎంతో ప్రభావము గలవి.

10 కోయిల్స్ గల ప్యాకెట్లోంచి, ఒక డబుల్ కోయిల్ తీసి కామాలా వుండే వైపు భాగాన్ని రెండు వేళ్ళ మధ్య అదిమి పెట్టి నెమ్మదిగా విడదీశాను.



తలుపులు, కిటికీలు మూసేసి కోయిల్ స్టాండ్‌పై వుంచి అ మూల నేల మీద వెలిగించాను. ఓ ఇరవై నిమిషాలక దాని యొక్క పొగ వ్యాపించడం ప్రారంభించగానే... నేను ఓ కిటికీ తెరిచాను. దోమలు వెంటనే పారిపోయాయి.

మలేరియా, ఫైలేరియా వ్యాధుల నిరోధానికి ఇవి నిపార్సు చేయబడుతున్నాయి— దోమకాట్ల బాధలు లేక వుండనేవుండవు. ఒక కోయిల్ గదిలో వారందరి కోసం పాలు...8 గంటలు కాలుతుంది. పిల్లలకు కూడా హానిచేయదు.

ఇలాంటి కోయిల్స్ జపాన్, హాంగ్‌కాంగ్, సింగపూర్, కెనడా దేశాలలో చాలా ప్రసిద్ధికెక్కినవి. ఆశ్చర్యమేముంది...? వీటి ధర తక్కువే.... కాని ప్రభావం మాత్రం చాలా ఎక్కువే. మాకిప్పుడు దోమల బాధ లేకుండా హాయిగా నిద్రపడుతోంది!

టార్టాయిస్—భారతదేశంలో లభించే ఈ రకపు దోమల నివారిణి ఇదొక్కటే.

ఈ మస్కిటో కోయిల్ ఇప్పుడు మంచి ఫలితాల కోసం అభివృద్ధిపరచబడింది కూడా.

తయారుచేయువారు:
లోంబే కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్
మార్కెటింగ్ వారియు విభాగం, 129, మహాత్మా గాంధీ రోడ్, ఫోర్ట్, బొంబాయి 400 001 టెలిఫోన్: 251970

everest/770/BCL-TL

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్

1974 జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

నేడు స్త్రీల రోజు

స్త్రీలకు మాత్రమే ప్రవేశం గలదు. స్టాల్స్ వద్ద కొద్ది మంది పురుషులను అనుమతించబడును. ఎగ్జిబిషన్‌కు వచ్చు ముందు చిన్న కాగితం పైన పూర్తి పేరు, చిరునామా వ్రాసిన చీటీను మీ పిల్లల తలలో వుంచవలెను సరోజినీ నాయుడు వనితా మహావిద్యాలయ బాలికలచే నేడు సాంస్కృతిక కార్యక్రమం జరుపబడును.

తదుపరి స్త్రీల రోజు. 24.1.74 పశు ప్రదర్శనం: 27.1.74

తదుపరి ప్రదర్శనం: 29.1.74 ఉద్యానవన ప్రదర్శనం: జనవరి 31వ తేదీ

మరియు ఫిబ్రవరి 1, 2 తేదీలు పిల్లల రోజు: 31.1.74

కళాకారుల పోటీ: రంగోలి: జనవరి 26; వస్త్ర అద్దకం: జనవరి 29; పెయింటింగ్: జనవరి 28; ఎంబాయిడరీ ఫిబ్రవరి 2వ తేదీ; బొమ్మలు చేయుట: ఫిబ్రవరి 3వ తేదీ

ఎగ్జిబిషన్ ఆఫీసు నుండి పాస్కెట్టులు పొందవచ్చును.

మేడారం సమ్మక్క సారలమ్మ తీర్థం (జాతర)

(1974 ఫిబ్రవరి 6 నుండి 9వ తేదీ వరకు)

యా తీర్థపు పొరకల్యారము, గిరిజన్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ విశాలపట్నం తమకు అనుబంధించబడిన, వరంగల్ జిల్లా (ములుగు తాలూకా) ఏటూర్ నాగారంలోగల గిరిజన్ ప్రైమరీకో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి, ద్వారా మేడారం జాతర స్థలంకు మంచిరకం కొబ్బరికాయలు మరియు బెల్లంను తక్కువ రేట్లకు సరఫరా చేయుటకు ఏర్పాటు చేసినది యా తీర్థపు తమ గ్రామముల నుండి ఇది వసపులను తెచ్చుకొనుటలో తమ పరగనవసరంలేదు. యా తీర్థంకు కొబ్బరికాయలు మరియు బెల్లం జాతరకు ముందుగానే అనగా 1974 ఫిబ్రవరి 1వ తేదీ తదుపరి అత్యల్పపుధరలకు

(జి ఎస్ కృష్ణామూర్తి)

డివిజనల్ జనరల్ మేనేజరు

గిరిజన్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్

వరంగల్

(A.A)

వైద్య నిపుణుల రాక!

చర్మ వ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్.ఎం.పి. (ఇండి) ఎస్.ఎం.పి.) క్రింది కేంద్రములకు ప్రతి నెల వస్తున్నారు. తాండూర్, బెల్లి, తల్లమడ్డ, మేహామడ్డలు, సదాశివనగర్, ఆస్త్మా, దగ్గు, రొమ్ముకాసం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేని వారు వెంటనే మా వైద్యుని సంప్రదించి సందేహములు పరిష్కరించుకొనండి.

సంప్రదించు వేళలు: ఉ॥ 8 నుండి 12, సా॥ 2 నుండి 6 వరకు

సంప్రదింపునకు ఫీజు రు. 3-00.

17, 18 తేదీలు హైదరాబాదు — తాజ్‌మహల్ హోటల్ ఆబిడ్‌రోడ్

19వ తేదీ వరంగల్ — హోటల్ నటరాజ్ స్టేషన్‌రోడ్

20వ తేదీ ఖమ్మం — శేషమహల్ లాడ్జి మైసూర్ కేఫ్ (బస్‌స్టాండ్ సమీపంలో)

KARTHIKEYA VAIDYASALAI, PALAINI P.O., TAMIL NADU.

(IZRA)

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండర్ నోటీస్

దిగువ తెల్పిన పనులకు పి డబ్ల్యు డిలో రిజిస్టరయిన కంట్రాక్టర్లు మరియు సంస్థల కంపెనీల నుండి దిగువ సంతకం చేసిన వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి.

పని పేరు	అంచనా విలువ	దరావతు (పని అంచనా విలువలో 2%) రు.	టెండర్ ఫారం విలువ రు.	పూర్తి చేయవలసిన గడువు
1. రామగుండం, గోదావరి ఖనిలో డి.టి.సి కార్మికుడు 100లో ఎక్కువగా మార్పు చేయుట	8,25,000/-	6,600/-	10/-	పని అప్పగించిన తేదీనుండి తొమ్మిదినెలలు
2. రామకృష్ణాపూర్‌లో సాప్ IV డ్రిఫ్ట్ ఓవర్‌కాస్ట్ సబ్‌స్టేషన్ మిగతా అలాన్	8,60,000/-	7,000/-	10/-	" "
స్థలమగుండం, గోదావరి ఖని డివిజన్‌లో సోడ్యులో అవసరపు షెడు	60,000/-	1,000/-	5/-	పని అప్పగించిన తేదీనుండి ఆరు నెలలు

1. టెండర్ ఫారాలు 31-1-74 మధ్యాహ్నం 4.00 గంటలవరకు అమ్మబడును
2. టెండరు 1-2-74 సాయం॥ 5.00 గంటలవరకు తీసుకోబడును
3. టెండరు 4.2.74 మధ్యాహ్నం 12.00 గంటలవరకు తెరవబడును.
4. క్వాండిటీలు, స్పెసిఫికేషన్ షెడ్యూల్‌లో టెండర్ ఫారాలు ఎకౌంట్స్ ఆఫీసర్ (III) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పి.ఒ. లేదా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్ సి. కంపెనీ లిమిటెడ్ పి.ఒ. జక్కంపల్లి లేదా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్ సి. కంపెనీ లిమిటెడ్, రామగుండం డివిజన్ పి.ఒ. గోదావరి ఖనిలోని అన్ని పనిదినాలలో ఉ॥ 9.00 నుండి 4.00 గంటల మధ్య పనికి ఎదురుగా పేర్కొన్న వెలకు చలాన్ పొందవచ్చును.
5. టెండరు వెలకు ఎకౌంట్స్ ఆఫీసర్ III కార్యాలయం కొత్తగూడెం కాలరీస్ లేదా డిప్యూటీ జనరల్ మేనేజర్ కంపెనీ లేదా డిప్యూటీ జనరల్ మేనేజర్ రామగుండం డివిజన్ పి.ఒ. గోదావరి ఖనిలో రిజిస్టరయిన లేదా డిపార్ట్‌మెంటు పద్ధతిలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ పేర చెల్లించవలెను సెక్యూరిటీ దరావతు వెలకు రసీదును టెండరుకు జతపరచి అన్ని వివరాలను టెండరు తెరగిన్నప్పుడు పేర్కొనవలెను లేని యెడల టెండరు పరిశీలించరు సెల్వయిన్న టెండర్ల డిపాజిట్ వెలంలో దరావతు వెలకు సరుబాటు అనుమతించి జరుగు
6. ఏకారణం చూపక ఏ టెండరైనను లేదా అన్ని టెండర్లు పూర్తిగా కానిలేదా కొంత భాగం అంగీకరించుటకు దిగువ తెల్పినవారు హక్కు కలిగివున్నారు.
7. టెండర్ షెడ్యూల్‌లకు జతపరచిన గడువులోపల ఫారమును పూర్తి చేసిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో అమ్మే రిజిస్టరుచేయించుకొన్నవి కంట్రాక్టర్లు సవరణ పాలాలను టెండరుకు జత పరచి పంపవలెను

జనరల్ మేనేజర్

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

కొత్తగూడెం కాలరీస్ పి. ఒ.

ఖమ్మంజిల్లా. ఆ.ప్ర

యు. పిలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల జాబితాల ప్రకటన

లక్నో, జనవరి 16 (పి టి ఐ.)

ఉత్తర ప్రదేశ్‌లోని 425 విధానసభ స్థానాలలో 300 స్థానాలకు జనతాదళ్, 178 స్థానాలకు స్వతంత్ర, 214స్థానాలకు ప్రతిపక్ష కాంగ్రెస్, 61స్థానాలకు ఫార్వర్డ్ బ్లాక్ తమ అభ్యర్థులను నిర్ణయించి నిన్న ఆ జాబితాలను ప్రకటించాయి

ఒరిస్సాలో 64 స్థానాలకుగూడా అభ్యర్థుల పేర్లను నిర్ణయించినట్లు స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు పీలూమోడి చెప్పారు

యు పిలో పోటి చేస్తున్న వారిలో శ్రీయుతులు సి. బి. గుప్తా, జనార్దన్ ప్రసాద్ నిర్బంధంలో ఉన్న యు. పి. పోలీస్, సాయుధపోలీస్ సంఘ అధ్యక్షుడు రామ్‌కిలాస్ యాదోయాలూడా ఉన్నారు.

ఆర్ట్స్, క్రాఫ్టు టీచర్లకు సెలక్షన్ గ్రేడ్‌కై విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 16

ఆర్ట్సు అండ్ క్రాఫ్ట్ టీచర్లకుకూడా సెలక్షన్ గ్రేడును వర్తింపచేసే విషయం సానుభూతితో పరిశీలించగలమని విద్యాశాఖ కార్యదర్శి శ్రీ యన్. రమేశన్ ఇటీవల తమతో సమావేశమైన ఆర్ట్సు అండ్ క్రాఫ్టు టీచర్సు సంఘానికి చెప్పారు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీ జి.పి. మస్తానయ్య ఆ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు వి రామకోటయ్య, టి. లోకనాథం, వి.యస్. గోపాలరావు, టి. పాండు రంగారావు తదితరులు, 11 మంది వివిధ జిల్లాలనుండి వచ్చిన రాష్ట్రకార్యవర్గ సభ్యులున్నారు.

విదర్భ మంత్రుల రాజీనామాకై రామ్ హిడూ అభ్యర్థన

నాగపూర్, జనవరి 16 (పి టి.ఐ)

రామ్‌టెక్ లోక్‌సభ నియోజకవర్గం నుండి జరిగిన ఉప ఎన్నిక వలితంపైనే అధికారపార్టీ ప్రతిష్ఠ ఆధారపడి ఉన్నదని భావించిన విదర్భకు చెందిన మంత్రులందరూ ఇప్పుడు రాజీనామా చేయాలని ఆ ఉప ఎన్నికలో గెలుపొందిన ఇండిపెండెంట్ అభ్యర్థి రామ్‌హిడూ నిన్న ఒక ప్రకటనలో కోరారు.

"నిజమైన పోరాటం" మహావిదర్భ సంయుక్తసమితి, కాంగ్రెస్‌కూ మధ్యజరిగిందని, ప్రజాతంత్ర విధానాలకూ, నిరంకుశ గురియైన ప్రజలకూ మధ్యనే అని ఆయన అన్నారు.

'సహజ సంపద వినియోగానికి పరిశ్రమల ఏర్పాటు'

రాయలసీమలో నిరుద్యోగ సమస్య పరిష్కార మార్గాలపై ముఖ్యమంత్రికి మెమొరాండం

హైదరాబాద్, జనవరి 16

అనేక అనుబంధ పారిశ్రామిక సంస్థల అభివృద్ధికి పీఠంగా పనుత్పత్తిరంగంలో ఒక భారీ పరిశ్రమను ఏర్పరచి రాయలసీమలోని యువజన నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు రాయలసీమ వెనుకబడిన తరగతుల బలహీనవర్గాల కాంగ్రెస్ అధ్యక్షులు డా కె. పి. వి. భద్రయ్య ఈ నెల 12వ తేదీన ఒక విజ్ఞప్తి పంపారు.

"రాయలసీమ రతనాలసీమ" అని ప్రఖ్యాతివున్నా అనేక చారిత్రక కారణాల వల్ల ఈనాడు ప్రతిసంవత్సరము కరువు కాటకాలకు గురి అవుతున్నది. కరువు వచ్చినపుడు త్రిస్నిటి తుడువుగ ఏవో కొన్ని కరువుపనులు చేయించడం, అప్పుడు ఇవ్వడం జరుగుచున్నది. దీనివల్ల పలుకుబడి గల కంట్రాక్టరు, కొంతమంది పదవీ ఉద్యోగులు కొద్దో గొప్పో బాగుపడుతున్నారే గాని, కరువు బాధితులైన మర్యాదరగతి, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతర బలహీనవర్గాల వారులకు ఏవిధమైన ఉపయోగములేదు ఉద్యోగాలులేక నిరుద్యోగ విద్యావంతులైన యువకులు అనేక బాధలకు గురి అవుతున్నారు" అని ఆ విజ్ఞాపన పత్రంలో ఆయన పేర్కొన్నారు.

రాయలసీమ పశుల సర్వదారిద్ర్యాన్ని తొలగించడానికి, నిరుద్యోగ యువకులకు కొంతమేలు చేయడానికి ఒక్కటే చర్యలు తీసుకోవలసినదని ఆయన తమ విజ్ఞాపన పత్రంలో సూచించారు.

"కృష్ణా తుంగభద్ర, పెన్నా నదుల నీటిలో రాయలసీమలో ఎంతఎక్కువ వాడుకొనేందుకు వీలుంటే అంత వాడుకొనే అవకాశాన్ని కలుగచేయుటకు కృషి చేయండి.

"సంజీవయ్య 1961-62లో పురాతనమైన తొగురుపేట ప్రాజెక్టు, వరద రాజస్వామి ప్రాజెక్టుల నిర్మాణాన్ని అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పూర్తి అగునట్లు చూడండి

"త్రిశెలం ప్రాజెక్టును కేవలం పవర్ ప్రాజెక్టుగాకాక ఇరిగేషన్ ప్రాజెక్టుగా మార్చుచేయడానికి త్వరకృషి చేయండి.

"పూగర్భ జలాలకోసం చేస్తున్న సర్వే అసంతృప్తికరంగా వుంది. రాయలసీమలోని అన్ని గ్రామాల్లో ఈ సర్వే త్వరలో పూర్తి చేసి, నీళ్ళు ఎంతలోతులో వున్నదీ సర్వే నిపుణులు తెలుపునట్లు ఏర్పాటు చేయండి. ప్రస్తుతం నీళ్ళు ఎంత లోతులో వున్నదీ తెలియక, రైతులు వేలరూపాయలు ఖర్చు పెట్టి బావులు తవ్వుకొన్నప్పటికి నిష్ఫలపడక దివాలాతీసిగతి వచ్చారు"

రాయలసీమలో ఖనిజ సంపద అపారంగా ఉన్నదనీ, కడప జిల్లాలో నాణ్యమైన ఆస్బెస్టాస్, కడప, అనంతపురం కర్నూలు జిల్లాలో బెరైటీస్, కడప, కర్నూలు జిల్లాల్లో సున్నపురాయి; మొత్తం రాయలసీమలో ఇనుపరాయి లభిస్తాయని అటవీ సంపద కూడా అపారంగా ఉన్నదనీ, అందువల్ల ఆ సంపదను ఉపయోగించుకొని పరిశ్రమలు ఏర్పాటుచేస్తే కోట్ల రూపాయల ఆదాయమేకాక వేల మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని డాక్టర్ భద్రయ్య తెలిపారు

పరిశ్రమల మంత్రితో మాట్లాడి ఆ విషయంలో చర్యలు గైకొనడానికి యత్నిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

జనపనార మిల్లుల కార్మికుల వేతనాలపై త్వరలో పరిశీలన

త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి లక్ష్మణదాసు ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, జనవరి 16

రాష్ట్రంలోని జనపనార మిల్లుల కార్మికులకూ, యజమానులకూమధ్య ఒక అంగీకారం సాధించే నిమిత్తం త్వరలో త్రైపాక్షిక సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు కార్మిక మంత్రి ఎల్. లక్ష్మణదాసు తెలిపారు.

కలకత్తా నుండి హైదరాబాద్ వెళుతూ నిన్న ఇక్కడ రైల్వే స్టేషన్‌వద్ద పత్రికా విలేకరులతో మాట్లాడిన సందర్భంలో ఆయన పైవిధంగా తెలిపారు.

కార్మికునికి అదనంగా నెలకు 45రూపాయలు లభించే రీతిలో వేతనాలు, డి. ఎ. సదుపాయాలపై పశ్చిమ బెంగాల్ జనపనార మిల్లుల యాజమాన్య వర్గాలకూ కార్మికులకూమధ్య గత ఆదివారంనాడు ఒప్పందం జరిగిందనీ, మన రాష్ట్రంలో త్రైపాక్షిక సమావేశం జరిగేటప్పుడు దానిని మార్గదర్శకంగా తీసుకోగలమని ఆయన చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లోవలె ఇక్కడ కూడా జీతం పెంచకపోతే ఫిబ్రవరి మొదటి వారంలో కార్మికులు సమ్మె చేస్తారని నెల్లూరు జూట్‌మిల్స్ కార్మిక సంఘాధ్యక్షుడు పి సాంబశివరావు, చిరువలస జనపనార మిల్లు కార్మిక సంఘాధ్యక్షుడు, జి.వి.కె నాయుడు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

మన రాష్ట్రంలోని జనపనార మిల్లుల కార్మిక సంఘాల ప్రతినిధులూ, యజమానుల ప్రతినిధులు కూడా కలకత్తాలో జరిగిన సమావేశంలో హాజరైనారనీ, దేశంలోని జనపనార మిల్లులన్నిటిలోనూ వేతనాలు ఒక ప్రమాణంలో ఉండేటు చూడాలనే ప్రతిపాదనపట్ల సుముఖత ప్రకటించారనీ వారు చెప్పారు.

రైస్‌బజార్ సంక్షేమ సంఘం

సికిందరాబాద్, జనవరి 16

రైస్‌బజార్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన ఎన్నికలు జరిగినవి అధ్యక్షులుగా శ్రీ జి. శివపతిగౌడ్, ఉపాధ్యక్షులుగా శ్రీ యం. నరసింహారెడ్డి కార్యదర్శిగా శ్రీ జి శంకరయ్యగౌడ్ ఉప కార్యదర్శిగా శ్రీ కె. బాబురావు, కోశాధికారిగా శ్రీ టి. తండ్రి సేనగౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీ టి. యాదయ్యగౌడ్, అడ్వైజర్‌గా శ్రీ జి విశ్వేశ్వర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. పదమూడుమంది కార్యవర్గ సభ్యులనుకూడా ఎన్నుకున్నారు (హనుమాగోడా) రైస్ బజార్‌ను అభివృద్ధిపర్చడానికి కృషిచేయాలని కార్యదర్శి కోరారు

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastri.

ప్రకటన

1974 సంవత్సరంలో హైదరాబాద్ సూపర్‌బజార్ నుండి రేషు కంట్రాక్టు పని తులపిన వివిధ రకాల బాలీ గోనెసంచులు, దర్వులను కొనుటకు సీలువేసిన కొటేషన్లు కోరుచున్నారు కొటేషన్ వెంట రు 1000/- సెక్యూరిటి డిపాజిట్ తగిలించి 26-1-74 తేదీ సాయంత్రం 5-00 గంటల లోపు దిగువ తెల్పిన వారికి అందజేయవలెను

ఏ కారణం చూపక ఏ టెండరయిన అంగీకరించుట లేదా నిరాకరించుటకు మేనేజింగ్ డైరెక్టర్ హక్కు కలిగి వున్నారు. ఇతర వివరాలకు మేనేజింగ్ డైరెక్టర్‌కు పర్సనల్ అసిస్టెంట్ సూపర్‌బజార్ హైదరాబాద్ వారిని సంప్రదించవలెను

మేనేజింగ్ డైరెక్టర్

ప్రకటన

రేటు కంట్రాక్టు పద్ధతిపైన 1974సంవత్సరంలో మన్నికరకం వివిధ సైజులు, గేజులు పాలిథిన్ సంచుల సరఫరాకు సీల్ కొటేషన్లు కోరబడుతున్నవి కొటేషన్లు 26-1-74 తేదీ సాయంత్రం 5.00గంటల వరకు దిగువ తెల్పిన వారికి అందజేయాలి కొటేషన్ వెంట రు:1000/- సెక్యూరిటీ డిపాజిట్ రొక్కం జతపరచవలెను. ఏకారణంచూపక ఏకొటేషన్నైనా అంగీకరించుట లేదా నిరాకరించుటకు మేనేజింగ్‌డైరెక్టర్ హక్కు కలిగి వున్నారు.

ఇతర వివరాలు, సైజులకు మేనేజింగ్ డైరెక్టర్‌కు పర్సనల్ అసిస్టెంట్ సూపర్ బజార్ హైదరాబాద్ వారిని సంప్రదించవలెను.

మేనేజింగ్ డైరెక్టర్

ఆనందము లేనిదే జీవితము లేదు

డా॥ రాయ్

గుప్త రోగముల నివారణ నిపుణులు

జీవితానందము అనుభవించుటకు 24 సంవత్సరాల అనుభవంగల డా॥ రాయ్ సెక్స్ స్పెషలిస్టును సంప్రదించండి. సమస్యల బట్టి జనరల్ అమెరికన్ మెడిసిన్‌ల ద్వారా జరుపబడును

సమయం ఉ॥ 8-00 నుండి రా॥ 8-10 వరకు

రాయ్ మెడికల్ హాల్

PSTD-1950

పెయింట్ మార్కెట్ రోడ్, మనోహర్ లాడ్జి వద్ద, సికిందరాబాద్ ఫోన్: 72184

(ఆదివారం ఆస్పత్రి పనిచేయును)

ముసలితనం

బాధలకు ముందర బందాలు!

'ఇది ఖాయం' అని చెప్పడానికి వీలులేని ఈ విశాల సృష్టిలో ఒక్కటి మాత్రం ఖాయం-ముసలితనం! కాలం మారిపోయింది, సమిష్టి కుటుంబాల రోజులు గడచిపోయినవి.

"ఎవరికి వారే యమునాతీరే" అన్న పద్ధతిలో ఉన్నవి నేటి జీవితాలు. ముసలితనంలో మీకు ఆధారం ఉండి తీరాలి-ఆర్థికంగా స్తోమత కలిగితీరాలి, జీవిత బీమా సంస్థవారి ఎండోమెంట్ పట్టా మీకు కోటగా ఉంటుంది. నేడే ఆ పట్టా తీసుకొని ముసలితనం బాధలకు ముందర బందాలుపేసి హాయిగా ఉండండి.

జీవిత బీమాకు ప్రతి మరొకటిలేదు

EP LIC-8-73



CHW. 3-73

*పరిశీలించి చేయబడిన అధికతమ చిల్లర ధర (స్థానిక పన్నులు అదనం)